TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 24 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . బుధవారం 10 డిసెంబర్ 2025 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

## ప్రభుత్వంతో కార్పొరేట్ సంస్థల
# భారీ ఒప్పందాలు

- రెండో రోజు రూ.1.04 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్ ఒప్పందం
- ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల టెక్నాలజీ ఒప్పందం
- రూ.9 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందం
- మూడు దశల్లో ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా రూ.2,500 కోట్ల పెట్టుబడులు
- 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వైలోన్ నెక్సస్ ఒప్పందం
- హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌కు ఏజీపీ గ్రూప్ ఒప్పందం
- రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఏఐ-రెడీ డేటా పార్క్



**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమావేశాలు నిర్వహిస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. రెండోరోజు ఇప్పటివరకూ రూ.1.04 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్? స్వామి సమావేశం అయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్‌ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి చూపిస్తుంది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి.భారత్ బయోటెక్ రూ.1000 కోట్ల పెట్టుబడి : రాష్ట్రంలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకు వచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్(సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో దీని ద్వారా 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.ఇప్పటివరకూ రూ.1.04 లక్షల ఒప్పందాలు : తెలంగాణ రైజింగ్‌గ్లోబల్ సమిట్‌లో రెండోరోజు ఇప్పటివరకు రూ.1.04 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇలా పలు ఒప్పందాలు జరుగుతున్నాయి. తెలంగాణలో డెయిరీ విస్తరణ కోసం గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్‌ఒ ప్పందం కుదుర్చుకుంది. ఫుడ్? అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో ఒక ఒప్పందం జరిగింది. రెండు దశల్లో రూ.2 వేల కోట్ల పెట్టుబడులను ఫెర్టిస్ ఇండియా పెట్టనుంది.ఫుడ్ అండ్‌బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్-డ్రైడ్ కాఫీ ప్లాంట్ నిర్మాణానికి వింటేజ్? కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్?రెడ్డిని అరబిందో, భారత్ బయోటెక్ ప్రతినిధులు కలిశారు. అలాగే హెటెరో, ఎంఎస్ఎన్ ఫార్మా ప్రతినిధులు కలిశారు. ఈ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాయి.

## నకిలీ పత్రాల ద్వారా
# ఓటు హక్కు

- సోనియా గాంధీకి రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు




**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియా గాంధీకి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది. సోనియా గాంధీ నకిలీ పత్రాల ద్వారా ఓటు హక్కు పొందారని ఢిల్లీకి చెందిన న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌ను విచారించిన కోర్టు సోనియా గాంధీకి నోటీసులు జారీ చేసి సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ కేసులో సోనియా గాంధీతో పాటు ఢిల్లీ పోలీసులకు కూడా న్యాయస్థానం సమన్లు జారీ చేసిందిసోనియా గాంధీ పేరును 1980 ఓటర్ల జాబితాలో చేర్చారు. అయితే సోనియా గాంధీ 1983లో భారత పౌరసత్వం తీసుకున్నారు. అంటే సోనియా గాంధీ భారత పౌరసత్వం తీసుకోక ముందే నకిలీ పత్రాలు సమర్పించి ఓటు హక్కు పొందారనేది ఆమెపై ఆరోపణ. ఢిల్లీ న్యాయవాది వికాస్ త్రిపాఠి సోనియాపై పిటిషన్ వేశారు. అయితే సరైన ఆధారాలు లేవనే కారణంతో ఈ కేసును ఈ ఏడాది సెప్టెంబర్‌లో అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కొట్టేశారు మెజిస్టీరియల్ కోర్టు ఆదేశాన్ని వికాస్ త్రిపాఠి రౌస్ అవెన్యూ కోర్టులో సవాలు చేశారు రివిజన్ పిటిషన్ వేశారు. ఈ రివిజన్ పిటిషన్‌ను తాజాగా విచారించిన రౌస్ అవెన్యూ కోర్టుల ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే సోనియా గాంధీ, ఢిల్లీ పోలీసులకు నోటిసులు జారీ చేశారు. వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 6, 2026కు వాయిదా వేశారు.

## నిబంధనలు జనజీవితాలకు
## భారంగా కాకూడదు



**న్యూ ఢిల్లీ :**కేంద్ర మంత్రులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక సందేశమిచ్చారు. చట్టాలు, నియమ నిబంధనలు అనేవి జన జీవితాలను సులభతరం చేసేలా ఉండేలా తప్ప, వారిపై భారంగా మారకూడదని మంత్రులకు ప్రధాని హితవు పలికారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నూతన మార్గదర్శకాల కారణంగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ప్రధాని మోదీ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.బుధవారం దిల్లీలో జరిగిన అధికార ఎన్‌డీఏ కూటమి ఎంపీల సమావేశంలో ప్రధానమంత్రి మోదీ ఈమేరకు సందేశాన్ని ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలని ఎంపీలు, మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదని ప్రధాని తేల్చి చెప్పారని రిజిజు పేర్కొన్నారు. అనవసరంగా సాధారణ పౌరులకు ఇబ్బందిని, అసౌకర్యాన్ని కలిగించే చట్టాలు కానీ, నియమ నిబంధనలు కానీ లేకుండా చూడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. ప్రభుత్వ రూల్స్ వల్ల ప్రజలకు సౌకర్యం కలగాలనే అభిప్రాయాన్ని నరేంద్రమోదీ వ్యక్తం చేశారన్నారు.షోకాజ్ నోటీసులకు బదులిస్తూ ఇండిగో లేఖవిమాన పైలట్ల పనిగంటలపై పరిమితులను విధిస్తూ గత సంవత్సరం కొన్ని నూతన మార్గదర్శకాలను డీజీసీఏ జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను అమల్లోకి తెచ్చేందుకు అన్ని విమానయాన సంస్థలకు నిర్దిష్ట గడువును ఇచ్చింది. అయితే ఈ గడువులోగా మార్గదర్శకాల మేరకు సంస్థాగత ఏర్పాట్లను ఇండిగో ఎయిర్ లైన్స్ చేసుకోలేకపోయింది. ఈనేపథ్యంలో గత వారం రోజుల వ్యవధిలో ప్రతిరోజు వందలాది విమానాలను ఇండిగో రద్దు చేసుకుంది. ఫలితంగా దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీనిపై ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, సీఓఓ ఇసిడ్రె పోర్క్వెరస్‌లకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన డీజీసీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సర్వీసులు ఎందుకు రద్దు అవుతున్నాయి అనే దానిపై వివరణ ఇవ్వమని ఆ నోటీసుల్లో కోరారు.

## తెలంగాణలో
## చలి పులి పంజా



**హైదరాబాద్ :**రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత విపరీతంగా పెరగడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నా రు. దాదాపు అన్ని జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై దృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

## ఇండిగోకు డీజీసీఏ షాక్

- 5 శాతం విమానాల సంఖ్య తగ్గింపు!




**ఢిల్లీ, డిసెంబర్ 09:** భారత దేశంలో అతి పెద్ద విమానయాన సంస్థ ఇండిగో ఎయిర్ లైన్స్. 20 సంవత్సరాల చరిత్రలో ఇండిగో మంచి పేరు సంపాదించినా.. డిసెంబర్ 2 నుంచి తీవ్ర సంక్షోభం కొనసాగుతుంది.ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎక్కువ సంఖ్యలో విమాన షెడ్యూల్స్ కారణంగా సకాలంలో సేవలు అందించలేక ఇబ్బందులు పడుతుంది. ఈ క్రమంలోనే ఇండిగో వింటర్ షెడ్యూల్ లో కొన్ని విమానా స్లాట్స్ ని తగ్గించి.. వాటి ప్లేస్ లో ఇతర ఎయిర్ లైన్స్ ని కేటాయిస్తున్నట్లు కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలోనే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఇండిగో కి షాక్ ఇచ్చింది. ఇండిగో విమాన షెడ్యూల్ ను 5 శాతం తగ్గించినట్లు ప్రకటించింది. ఇండిగో రోజుకు దాదాపు 2,200 దేశీయ, అంతర్జాతీయ విమానాలను నడుపుతుంది.ఉత్తర్వుల ప్రకారం రోజుకు 110 విమానాల సర్వీస్ తగ్గించినట్లవుతుంది. బుధవారం సాయంత్రం వరకు సవరించిన షెడ్యూల్ ని సమర్పించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం ఉదయం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇటీవల ఇండిగోలో ఏర్పడిన సంక్షేమం దృష్ట్యా, మంగళవారం రాజీవ్ భవన్ లో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇండిగో తీసుకుంటున్న నిర్ణయాలు.. రీఫండ్, కస్టమర్ కేర్ ఇతర అంశాలపై చర్చించారు. భవిష్యత్ లో దేశంలో ఇలాంటి సంక్షోభం పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తుంది.

## కేసీఆర్ అంటే పోరాటం
## రేవంత్ అంటే వెన్నుపోటు



**హైదరాబాద్:** కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ అన్నారు. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం అని, రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్ రావు.. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. 'డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నాం. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదు. తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో
## సినీ ప్రముఖులు సమావేశం




**హైదరాబాద్, డిసెంబర్ 09:** స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రముఖలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడు తూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు. 24 క్రాఫ్ట్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచిం చారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేటితో అంటే.. మంగళవారంతో ముగియనుంది.

## జాతీయగీతం బెంగాల్‌కు
## పరిమితం కాదు



**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం వందేమాతరంపై చర్చను చేపట్టిందంటూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా తిప్పికొట్టా రు. జాతీయగీతం బెంగాల్‌కు మాత్రమే పరి మితం కాదన్నారు. జాతీయగీతాన్ని రాజకీ యాలతో ముడిపెట్టడం దురదృష్టకర మని వ్యాఖ్యానించారు. జాతీయగీతం 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యసభలో మంగళవారంనాడు జరిగిన చర్చలో అమిత్‌షా పాల్గొన్నారు.వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడంపై చర్చ ఎందుకని కొందరు సభ్యులు ప్రశ్నిస్తున్నారని, అయితే కాలంతో సంబంధం లేకుండా దేశప్రజల్లో వందేమాతరం ఎప్పటికీ స్ఫూర్తి నింపుతూనే ఉందని అమిత్‌షా అన్నారు. ఆ గేయానికి గతంలోనూ ఎంతో ఔన్నత్యం ఉందని, 2047లోనూ ఉంటుందని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భారతీయ వీరులు ప్రపంచంలో అజ్ఞాతంగా ఎక్కడ కలిసినా వందేమాతరం అని నినదించేవారని అన్నారు. వందేమాతర గీతాన్ని ఎందుకు చర్చించాలని ప్రశ్నించే వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికలకు ముడిపెట్టి వందేమాతరం కీర్తిని తక్కువచేసి చూపాలని కొందరు అనుకుంటున్నారని విమర్శించారు.నేటికీ మన సరిహద్దుల్లో దేశ అంతర్గత భద్రత కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న మన బలగాల నోట నిరం తరం వందేమాతరం మారుమోగుతోందని అన్నారు. తరతరాలకు వందేమాతరం స్ఫూర్తిని స్తోందని, వందేమాతర గీతంపై ఉభయసభల్లోనూ చర్చ జరపడం వల్ల భవిష్యత్ తరాలవారు కూడా మన జాతీయగీతం ప్రాధాన్యత, కీర్తిని తెలుసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. వందేమాతరం అంటూ నినదించిన వారిని ఇందిరాగాంధీ జైళ్లలో పెట్టించారని చెప్పారు. వందేమాతరంపై సోమవారంనాడు చర్చ జరిగినప్పుడు కూడా గాంధీ ఫ్యామిలీకి చెందిన ఇద్దరు గైర్హాజరయ్యారని గుర్తుచేశారు.

# కవితపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మార్తె కల్వకుంట్ల కవితపై కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మా ధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత సో మవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించి.. నియో జకవర్గ అభివృద్ధిపై విమర్శలు చేసిన నేపథ్యంలో.. దీనికి కౌంట ర్‌గా కృష్ణారావు ఘాటు వ్యాఖ్యలు చేయటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కవిత సోమవారం జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లిలో పర్యటించి వై జంక్షన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కూకట్‌పల్లి హైదరాబాద్‌కు కామధేనువుగా మారిందని ఇక్కడ సుమారు రూ. 2,000 కోట్ల రూపా యల విలువైన భూములను గత ప్రభుత్వం విక్రయించినప్పటికీ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆమె విమర్శించారు. కవిత చేసిన ఈ విమర్శలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అదే స్థాయిలో, వ్యక్తిగత ఆరోపణలతో కౌంటర్ ఇచ్చారు. కవిత చరిత్ర ఏంటో తనకు బాగా తెలుసునని, ఆమె ఏ బంగారం దుకాణాన్ని వదల్లేదని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కవిత సంగతి.. ఆమె భర్త సంగతి తనకు పూర్తిగా తెలుసునని అన్నారు. 'మంత్రి పదవులు ఎంతకు అమ్ముకున్నావో అందరికీ తెలుసు. నీ బండారం బయటపెడితే నువ్వు బయట కూడా తిరగ లేవు' అని కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై ఉన్న అభిమానంతోనే తాము ఇప్పటి వరకు కవితపై మాట్లాడలేదని స్పష్టం చేశారు. పార్టీలో కీలక నేత అయిన మాజీ మంత్రి హరీశ్ రావును పార్టీ నుంచి వెళ్లగొట్టాలని కవిత ప్లాన్ వేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, కేటీఆర్‌ను అరెస్ట్ చేయించి ఆ తరువాత దోచుకు తినడానికే ప్లాన్ చేశారని మండిపడ్డారు. కవిత భర్త అక్రమాల చిట్టా తన వద్ద ఉందని కూడా కృష్ణారావు హెచ్చరించారు. కవిత లిక్కర్ క్వీన్ అని.. అందుకు ఆమె ఇంట్లో పెరుగుతున్న పెంపుడు కుక్కే నిదర్శనమన్నారు. ఆ కక్కకు ఆమె విస్కీ అని పేరుపెట్టారని.. దీన్నిబట్టే ఆమె లిక్కర్ వ్యాపారం గురి ంచి అర్థం చేసుకోవచ్చునని అన్నారు. కాగా, కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. పార్టీ వ్యతిరేక కార్యక లపాలకు పాల్పడుతున్నారని రెండు నెలల క్రితం ఆమెను అధి నేత కేసీఆర్ సస్పెండ్ చేసారు. ఆ తర్వాత ఆమె జాగృతి పేరుతో కార్యకలపాలు సాగిస్తున్నారు. జనం బాట పేరుతో రాష్ట్రవ్యాప్త పర్యటనకు వెళ్లారు. గతంలో హరీష్ రావుపై.. ఇటీవల మాజీ మంత్రి మల్లారెడ్డిపైనా అవినీతి ఆరోపణలు చేశారు. దీంతో తాజాగా మాధవరం కృష్ణారావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

# కాల్పులు జరుపుతాం, బాంబు వేస్తాం
## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు మెయిల్




**హైదరాబాద్, డిసెంబర్ 9:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయా నికి మరో బాంబు బెదిరింపు తీవ్ర కలకలం రేపుతోంది. ఒకేరోజు రెండు సార్లు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో ఎయిర్‌పోర్టు సిబ్బంది అప్రమత్తమయ్యారు. తమకు ఒక మిలియన్ ఇవ్వాలని గుర్తుతెలియని వ్యక్తులు డిమాండ్ చేస్తూ మెయిల్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే ఎయిర్‌పోర్టులోని జనాలపై కాల్పులు జరపడమే కాకుండా బాంబు వేస్తామని మెయిల్ చేశారు. అంతేకాకుండా అమెరికా వెళ్ళే విమానాన్ని హైజాక్ చేసి బెంగళూరులో కూల్చివేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి నుంచి మెయిల్ వచ్చింది. బెదిరింపు వచ్చిన మెయిల్, ఫోన్ నెంబర్ వివరాలను ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. మెయిల్ గుర్తించారు. కాగా.. ఈరోజు ఉదయం కూడా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. జాస్పర్ పకార్ట్ అనే (అమెరికా న్యూయార్క్) వ్యక్తి బాంబు బెదిరింపు మెయిల్ చేసినట్టు అధికారులు గుర్తించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి అమెరికా వెళ్ళే విమానాల్లో బాంబు ఉందని విమానాలు టేకాఫ్ అయిన పది నిమిషాల్లో బాంబు పేలుస్తానంటూ బెదిరింపు మెయిల్ పెట్టాడు. బాంబు పేలకూడదు అంటే ఒక మిలియన్ డాలర్‌లు ఇవ్వాలని బెదిరింపులకు దిగాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఎయిర్ పోర్ట్ అధికారులు ఎయిర్ పోర్ట్‌లో అన్ని ప్రాంతాలను తనిఖీలు నిర్వహించారు. అయితే రెండో సారి కూడా అలాంటి మెయిల్ రావడంతో విమానాశ్రయ సిబ్బంది మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి



**హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 9:** మేడారం జాతరకు వచ్చే భక్తులందరూ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని వరంగల్ ఆర్టీసీ రీజినల్ ఎండీ విజయభాను సూచించారు. గత మేడారం జాతరలో ట్రాఫిక్ జామ్ వల్ల ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిందని తెలిపారు. ఈ ట్రాఫిక్ జామ్‌కి కారణం సొంత వాహనాలు విరివిగా రావడమేనని అన్నారు. ప్రైవేటు వాహనాలు నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్ వలన ట్రాఫిక్ జామ్ జరిగి మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ప్రైవేట్ వాహనాల వలన జాతర సమయంలో ప్రమాదాలు కూడా జరిగాయని కావున అమ్మవార్లను దర్శించుకోవడానికి మేడారం వచ్చే భక్తులందరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలన్నారు. మేడారం జాతర సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లు, నడపవలసిన బస్సులు, సిబ్బందికి ప్రయాణికులకు ఏర్పాటు చేయవలసిన సౌకర్యాల గురించి వరంగల్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల మెకానికల్ సూపర్‌వైజర్‌లు, ఎస్‌డీఐలు, సేఫ్టీ వార్డెన్లు, స్టోర్ సూపర్‌వైజర్లతో వరంగల్ రీజియన్ మేనేజర్ సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని పనులను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. డిపోల వారీగా ఆపరేషన్లకు సంబంధించి పలు సూచనలు చేశారు. మేడారం జాతర 2026 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరగనుందని జాతర కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం గత జాతర సందర్భంగా నడిపిన బస్సులు ప్రయాణికుల కోసం చేసిన ఏర్పాట్లను ఈ జాతరలో నడపాల్సిన బస్సులకు సంబంధించిన ఏర్పాట్లు, సిబ్బందికి, ప్రయాణికుల సౌకర్యాల గురించి సమావేశంలో చర్చించారు. మేడారం జాతర కోసం నడిచే బస్సులన్నీ ఒకే లైన్‌లో ఒకదాని తర్వాత ఒకటి వెళ్లేలా డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు మీద బస్సుల ఆపరేషన్ సింగిల్ లైన్‌లో ఉండేలా చూసుకోవాలని, జాతరకు నడపాల్సిన అన్ని బస్సులను ముందుగానే తనిఖీ చేసి, తగిన మరమ్మతులు చేసి జాతరకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. జాతర సమయంలో ఎలాంటి బస్సు రిపేర్లు కానీ ఫెయిల్యూర్లు కానీ రాకుండా చూసుకోవాలన్నారు.

# కడియం శ్రీహరి పదవిలో ఉండేది మూడు నెలలే



**లింగాల గణపురం :** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై పార్టీ ఫిరాయింపుల వేటు మూడు నెలల్లోపు పడుతుందని జన గామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా లింగాల గణపురం మండ లం లోని పలు గ్రామాల్లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ఇంకా మూడేళ్లు ఎమ్మెల్యేగా ఉంటా నని, ఎంపీగా కడియం కావ్య ఉంటుందని కడియం కలలు కంటున్నాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించకపోతే తాను ఆ గ్రామాలకు నయా పైసా ఇవ్వనని ఓటర్లను కడియం బెదిరిస్తున్నాడని పల్లా ఆరోపించారు. గ్రామపంచాయతీ నిధులు ఏమైనా కడియం అబ్బ సొమ్మ అంటూ విరుచుకుపడ్డారు. కోన్ కిస్కా గొట్టం గాళ్ల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. ఖబర్దార్ కడియం పిచ్చి వేషాలేస్తే బీఆర్ఎస్ ఉద్యమించి తాటతీస్తుందని ఆయన హెచ్చరించారు. సమావేశాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు సేవేలి సంపత్, చిట్ల జయశ్రీ, ఉపేందర్ రెడ్డి, దుంబాల భాస్కర్ రెడ్డి, గ్రామాల బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలు ప్రతి ఒక్కరి బాధ్యత : సీపీ సునీల్ దత్



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 09 :** గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు, రాజకీయ నాయకుల బాధ్యత ఉంటుందని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట సర్కిల్ వద్ద గల రామ్ లీలా ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం రూరల్ మండలంకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 14న మండలంలోని గ్రామ పంచాయతీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ప్రచార కార్యక్రమాలు ముగించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున, ఎన్నికల అధికారుల తరపున అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతు ందన్నారు. గ్రామంలో ఎలాంటి అలజడులు, గొడవలకు తావిపోవద్దని, వ్యక్తిగత వివాదాలకు చోటు ఇవ్వరాదన్నారు. ఎన్నికల నియమాలను తప్పకుండా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఎన్నికల అధికారులు మాట్లాడుతూ.. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తే ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. 5 వేల లోపు ఓటర్లు కలిగిన గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.1,50,000, వార్డు అభ్యర్థి రూ.30 వేల లోపు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. గ్రామాల్లో అభ్యర్థులు చేసే ఖర్చుపై ప్రత్యేకంగా షాడో టీంలు పసిగడుతున్నాయన్నారు. ఓటర్లను పోలింగ్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చే బాధ్యత ఎన్నికల అధికారులే చూసుకుంటారని, రాజకీయ పార్టీల నాయకులు జోక్యం చేసుకోవద్దన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగితేనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని తద్వారా గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుం దన్నారు. ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వొచ్చన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఎట్టి పరిస్థితిలో ర్యాలీలు, డీజేలకు అనుమతి ఉండబోదన్నారు. విజయం సాధించిన అభ్యర్థులు, పరాజయం పాలైన అభ్యర్థులను కించపరిచే విధంగా ప్రవర్తిస్తే పోలీస్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదు అయితే జీవితాంతం వెంటాడుతాయని, ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీ పీ సీ (ఏ ఆర్) విజయ్ కుమార్, శిక్షణ కలెక్టర్ అపూర్వ, తాసీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్, సిఐలు ముష్కరాజ్, తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించుకోవాలి



**హనుమకొండ రస్తా, డిసెంబర్ 8:** బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి పోస్టర్లను బీసీ జేఏసీ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలోగానీ, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్‌లలో జరిగిన బహిరంగ సభలోగానీ సీఎం రేవంత్‌రెడ్డిగానీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆ మాటే మాట్లాడడం లేదన్నారు. బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడారని ఆయన మండిపడ్డారు. ఇక సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యట నలో ప్రధాని నరేంద్రమోడీని కలిసిన సందర్భంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం విచారణ వాయిదా



**న్యూఢిల్లీ, డిసెంబర్ 09:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం విచారించి.. ఈ నిర్ణయం తీసుకుంది. అసలు అయితే ఈ పిటిషన్‌పై నవంబర్ 18వ తేదీనే వాదనలు జరగాల్సి ఉంది. కానీ ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో.. ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది. ఇక ఈ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్ ఇవ్వకుండా విసిగించడంతోపాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించడం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనలను వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రిసెట్ చేయ్యాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇంతకీ ఏం జరిగిందంటే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురి కీలక నేతలపై ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు సైతం ఆరోపించారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది.

# తెలంగాణలో స్కూళ్లకు 6 రోజులపాటు సెలవు




**హైదరాబాద్:** సాధారణంగా స్కూల్ విద్యార్థులు ఎప్పుడు హాలిడేస్ వస్తాయా.. ఎలా ఎంజాయ్ చేయాలా అని తెగ ఎదురు చూస్తుంటారు. ఎప్పుడూ చదువులో మునిగిపోయే విద్యార్థులకు హాలిడేస్ ఎంతో రిలాక్స్ ఇస్తుంటాయి. వారాంతపు సెలవులు, పండగలు, ఇతర సెలవులతో ఒత్తిడి తగ్గి సరదాగా గడిపే అవకాశం లభిస్తుంది. ఆ సమయంలో ఆటలు ఆడటం, కొత్త విషయాలు తెలుసుకోవడం, కుటుంబంతో విహారయాత్రలకు వెళ్లే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలలకు ఆరు రోజులపాటు సెలవులు రాబోతున్నాయి. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఏకంగా ఆరు రోజుల పాటు సెలవులు దొరకనున్నాయి. తొలి విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 10, 11 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు కూడా జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ డిసెంబర్ 13, 14 తేదీల్లో జరగనున్నాయి. ఆ రెండు రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో రెండు రోజులు కలిసి వచ్చాయి. మూడో విడత పోలింగ్ సందర్భంగా డిసెంబర్ 16, 17 తేదీల్లో పాఠశాలలకు హాలిడేస్ ప్రకటించారు. ఎందుకంటే పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడంనిర్ణయం తీసుకుంది. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్, కార్మికులకు నెలవారి వేతనంతో కూడిన హాలిడే 11వ తేదీన ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వు జారీ చేసింది. ఇదిలా ఉంటే.. డిసెంబర్ 25న క్రిస్మస్ పండగ, 26న బాక్సింగ్ డే, 28 ఆదివారం స్కూల్స్ కి సెలవులు రావడంతో విద్యార్థులు ఖుషీ ఖుషీగా ఉన్నట్లు తెలుస్తోంది.

# రోజూ 300 మంది ప్రభుత్వ ఆస్పత్రులకు క్యూ కడుతున్న బాధితులు



హైదరాబాద్ : కుక్క కాటు కేసులు ఆస్పత్రుల్లో ఇటీవల పెరుగుతున్నాయి. ఐపీఎంకు, ఫీవర్ ఆస్పత్రికి బాధితులు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు కుక్కకాటు బాధితులు రోజుకు 300 మందికి పైగా వస్తున్నారని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. కుక్కకాటుకు గురైన వారికి నారాయణగూడ ఐపీఎంలో టీకా సదుపాయం ఉంది. నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో టీకాలు, వ్యాక్సిన్ వేస్తున్నారు. అన్ని ప్రభుత్వ, పట్టణ ప్రాథమిక, జిల్లా ఆస్పత్రుల్లో వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. ఫీవర్ ఆస్పత్రికి కుక్క కాటు బాధితుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఆస్పత్రిలో కుక్కకాటు వ్యాక్సిన్ ఇవ్వడంతో పాటు రేబిస్ బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఫీవర్ ఆస్పత్రిలో 2023లో 27,172 మందికి చికిత్స అందించగా, 13 మంది రేబిస్?తో చనిపోయారు. 2024లో 29,054 మందికి చికిత్స చేయగా, 16 మంది చనిపోయారు. ఈ ఏడాది 24,705 మందికి వైద్యం అందించారు. 34 మంది రేబిసతో మృతిచెందారు.- ఫీవర్ ఆస్పత్రికి రోజుకు సగటున 60 నుంచి 80 కేసులు వస్తున్నాయి. నెలలో ఒకటి, రెండు కేసులు రేబిసకు సంబంధించినవి ఉంటున్నాయి. ప్రతీ ఏడాది 20 వేలమంది టీకాలు వేసుకుంటున్నారు.- నారాయణగూడ ఐపీఎంకు ఈ ఏడాది ఇప్పటి వరకు 33,765 మంది కుక్కకాటు బాధితులకు వ్యాక్సిన్ ఇచ్చారు. ఐపీఎంను ప్రతీనెల 2,200 నుంచి 2,600 మంది కుక్కకాటు బాధితులు ఆశ్రయిస్తున్నారు.- హయత్‌నగర్ ఆస్పత్రిలో నెలకు 400 మంది చికిత్స పొందుతున్నారు. వనస్థలిపురం ఆస్పత్రికి నెలకు 275-300 మందికి కుక్కకాటు టీకాలు వేస్తున్నారు.- రాజేంద్రనగర్ ఆరోగ్య కేంద్రంలో నెలకు 90-100 మంది, హయత్‌నగర్ నెలకు 300 మంది టీకాలు వేయించుకుంటున్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి.- శేరిలింగం పల్లి, కుత్బుల్లాపూర్, దుండిగల్, షాపూర్‌నగర్, సూరారం ఆరోగ్య కేంద్రాలకు రోజుకు 5 నుంచి 10 మంది కుక్కకాటు బాధితులు వెళ్తున్నారు.- పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోజుకు పది మందికిపైగా కుక్కకాటు బాధితులు వ్యాక్సిన్లు వేయించుకుంటున్నారు.- కింగ్‌కోఠి, అమీర్‌పేట ప్రభుత్వ జిల్లా ఆస్పత్రులు, కొండాపూర్, వనస్థలిపురం, హయత్‌నగర్ ఆస్పత్రులతోపాటు, కుత్బుల్లాపూర్, దుండిగల్, షాపూర్‌నగర్, సూరారం, శేరిలింగంపల్లి, హాఫీజ్‌పేట, రాయదుర్గం ఆరోగ్య కేంద్రాలలో కుక్కకాటుకు వ్యాక్సిన్ వేస్తున్నారు.- ఫీవర్ ఆస్పత్రికి రేబిస్ బాధితుల సంఖ్య పెరుగు తుంది. ప్రతీనెల ఒకరిద్దరు ఆస్పత్రిలో చేరుతున్నారు. కుక్క కరిస్తే. కుక్క కరిస్తే వెంటనే ఫస్ట్ ఎయిడ్ చేసుకుని వైద్యుడి వద్దకు వెళ్లి టీటీ ఇంజెక్షన్ చేయించుకోవాలి. తర్వాత టీకా, వ్యాక్సిన్ వేయించుకోవాలి. కుక్క కాటుకు గురైన వారికి యాంటీరేబిస్ వ్యాక్సిన్(ఏఆర్వీ), రేబిస్ ఇమ్యునోగ్లాబులిన్(రిగ్)వ్యాక్సిన్‌లు ఇస్తామని వైద్యులు తెలిపారు.- కుక్క కరచిన చోట కారం, పసుపు వంటివి వేసి కట్టు కట్టవద్దు- సొంత వైద్యం, చిట్కా, నాటు వైద్యం చేయొద్దు- కుక్క కరిసిన ప్రాంతాన్ని డెటాయిల్, సబ్బుతో శుభ్రంగా కడగాలి- కుక్క కరిచిన భాగంలో ఆయింటిమెంట్ పెట్టాలి. తీవ్రతను బట్టి వ్యాక్సిన్. రేబిస్ వ్యాధి సోకితే ప్రాణానికి ముప్పు. పిచ్చికుక్క, వీధికుక్కలు, పెంపుడు కుక్కలు కరిచినా వెంటనే వైద్య చికిత్సలు తీసుకోవాలి. టీకా వేయించుకున్న తర్వాత 48 గంటల్లోగా తీవ్రతను బట్టి ఇమ్యున్ గ్లోబులిన్ (రిగ్)వ్యాక్సిన్ తీసుకోవాలి. రేబిస్ వ్యాధి ఉన్న కుక్క కరిస్తే దానికి అనుగుణంగా అవసరమైన వ్యాక్సిన్ వేయించుకోకపోతే ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంది. రేబీస్ సోకిన వారిలో జ్వరం, కన్ఫ్యూజన్, యాంగ్జయిటీతో పాటు హైడ్రో ఫోబియా, ఫొటో ఫోబియా, ఎయిర్ ఫోబియా ఉంటాయి.

# ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తేవడంతో చంద్రబాబు ఫస్ట్



**అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబు పదే పదే వల్లిస్తున్న సంపద సృష్టి అనేది ఓ అభూత కల్పన అని వైసీపీ నాయకుడు , మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తేవడంలో ఆయన ముందుంటారని విమర్శించారు.మంగళవారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. వైఎస్ జగన్ హయాంలో ఏపీ జీడీపీ వేగంగా పెరిగి సంపద సృష్టిస్తే దానిని చంద్రబాబు ప్రభుత్వం వాడుకుంటుందని ఆరోపించారు. మూలధన పెట్టుబడి ఎవరి హయాంలో ఎక్కువ ఉందో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు.చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలోని లక్షా 91 వేల కోట్ల ఆస్తులను తాకట్టు పెట్టి 9 వేల కోట్లు అప్పు తెచ్చారని పేర్కొన్నారు. 18 నెలల కాలంలో 2 లక్షల 66 వేల 516 కోట్లు అప్పు తీసుకొచ్చి డబ్బు ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు.ప్రజల రక్తాన్ని తాగుతూ అప్పులు చేస్తున్నారని, దేశానికి ధాన్యాగారంగా పేరున్న ఆంధ్రప్రదేశ్‌ను భ్రష్టుపట్టించారని పేర్నినాని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత నుంచి దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

## మెగా బ్రదర్‌కు దోఖా నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని చంద్రబాబు చెప్పి ఏడాది పూర్తి



**అమరావతి:**మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి అందని ద్రాక్షలాగే మారిపోయింది. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తానని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించి.. ఇవాల్టికి ఏడాది పూర్తయ్యింది. కానీ దీనిపై ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడం గమనార్హం. సరిగ్గా ఏడాది క్రితం అంటే.. 09-12-2024న టీడీపీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో మూడు రాజ్యసభ స్థానాలకు టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు , సాన సతీశ్, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్యను రాజ్యసభ కూటమి అభ్యర్థులుగా ప్రకటించారు. ఇక జనసేన నుంచి నాగబాబును రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ విడుదల చేసి ఏడాది అవుతున్నప్పటికీ.. నాగబాబు మంత్రి పదవి మాత్రం ఆచరణలోకి రాకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక పాత్ర పోషించారు. వైసీపీని ఓడించేందుకు మిగిలిన ప్రధాన పార్టీలన్నింటినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చారు. ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చారు. ఈ క్రమంలో జనసేన పార్టీలో నాగబాబు కీలకంగా వ్యవహరించారు. తమ్ముడి సక్సెస్ కోసం ఎన్నో త్యాగాలను చేశాడు. 2024 ఎన్నికల్లో నరసాపురం నుంచి నాగబాబు పోటీ చేయాలని అనుకున్నాడు. కానీ కూటమి పొత్తు నేపథ్యంలో ఆ సీటును వదిలేసుకున్నాడు. అనకాపల్లి నుంచి పోటీ చేయాలని భావించినప్పటికీ.. చివరి క్షణంలో బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్ కోసం త్యాగం చేయాల్సి వచ్చింది. ఇక ఎమ్మెల్యేగా పోటీ చేద్దామని అనుకున్నా అది కుదరలేదు. దీంతో రాజ్యసభకు పంపించాలని పవన్ కల్యాణ్ అనుకున్నారు. కానీ అది కూడా కుదరలేదు.

## జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థగా ఏపీ : మంత్రి అనగాని




**అమరావతి, డిసెంబర్ 09:** జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నామన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నామని తెలిపారు. మంగళవారం అమరావతిలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. గత పాలకులు చేసిన పాపాల వల్లే రెవెన్యూ శాఖలో సమస్యలు కొనసాగుతున్నాయని మండిపడ్డారు.ఏడాదిన్నరగా వైసీపీ ప్రభుత్వ పాపాలు కడిగేందుకు కృషి చేస్తున్నందు వల్లే ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేక పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకునేందుకు గత పాలకులు అస్తవ్యస్తం చేసిన విధానాలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయని పేర్కొన్నారు. 7, 600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశామని ఈ సందర్భంగా మంత్రి అనగాని సోదాహరణగా వివరించారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు ఆదేశించారని ఆయన గుర్తు చేసుకున్నారు.

## తిరుపతిలో దారుణం పాలిటెక్నిక్ విద్యార్థిని పై ర్యాపిడో ఆటో డ్రైవర్ అత్యాచారం

**తిరుపతి:**పాలిటెక్నిక్ విద్యార్థినితో పరిచయం పెంచుకున్న ర్యాపిడో డ్రైవర్.. ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరింపులకు కూడా దిగాడు.వివరాల్లోకి వెళ్తే.. తిరుపతిలోని ఎస్వీ పాలిటెక్నిక్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని ప్రైవేటు హాస్టల్‌లో ఉంటుంది. అక్కడి నుంచి మరో హాస్టల్‌కు మారుతున్ సమయంలో ర్యాపిడోలో ఆటోను బుక్ చేసుకుంది. అప్పుడు ర్యాపిడో ఆటో డ్రైవర్ సాయికుమార్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ సమయంలో ఫోన్ నంబర్ తీసుకున్న సాయికుమార్ తరచూ విద్యార్థినికి కాల్ చేసేవాడు. ఏదైనా సాయం కావాలంటే చెప్పు చేస్తానని కూడా చెప్పేవాడు. ఈ క్రమంలో విద్యార్థినికి ఒకసారి డబ్బులు అవసరం పడటంతో ర్యాపిడో డ్రైవర్ సాయికుమార్‌ను అడిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సదరు విద్యార్థిని మైనర్ కావడంతో నిందితుడిపై ఫోక్సో యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# పరకామణి కేసు హైకోర్టుకు సీఐడీ మరో నివేదిక




**అమరావతి, డిసెంబర్ 9:** తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మరో నివేదికను హైకోర్టుకు సీఐడీ సమర్పించింది. తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై సీఐడీ అదనపు నివేదికను వేసింది. అదనపు నివేదికను మరో రెండు సెట్లను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సమర్పించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. లోక్ అదాలత్ అవార్డ్ చట్టబద్ధతను తేల్చేందుకు విచారణ జరువుతున్న సీజే నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలన నిమిత్తం నివేదికలు వారి ముందు ఉంచాలని రిజిస్ట్రీకి న్యాయస్థానం స్పష్టీకరించింది. అదనపు నివేదికను పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేసేందుకు తదుపరి విచారణను రేపటి (బుధవారం) హైకోర్టు వాయిదా వేసింది.కాగా.. అంతకు ముందే పరకామణి చోరీ కేసు రాజీ వ్యవహారం, రవికుమార్ ఆస్తులపై నివేదికలను సీఐడీ అధికారులు సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేసిన విషయం తెలిసిందే. సీఐడీ నివేదికను తమకు అందజేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న రవికుమార్ తరఫు సీనియర్ న్యాయవాది అభ్యర్థనను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. కాగా.. 2023 ఏప్రిల్ 29న పరకామణి విధుల్లో రవికుమార్ అమెరికన్ డాలర్లను అపహరిస్తూ దొరికిపోయాడు. అయితే తొలిసారి దొంగతనం చేశానంటూ రవికుమార్?తో క్షమాపణ చెప్పించి ప్రభుత్వ లెక్కల ప్రకారం అప్పట్లో 14 కోట్ల 43 లక్షల విలువైన రవికుమార్ ఆస్తులను టీటీడీకి గిఫ్ట్ డీడ్?గా ఇచ్చేలా చేశారు. 2023 జూన్ 19న ఆ మేరకు తీర్మానం చేయడం ఆ తర్వాత 3 నెలలకే కేసును రాజీ కుదర్చడం వెనుక ఉన్న మతలబుపై విచారణ జరిపిన సీఐడీ హైకోర్టుకు నివేదిక సమర్పించింది.

# 2047 నాటికి నెంబర్ 1కు ఇండియా, ఇండియన్స్



**అమరావతి, డిసెంబర్ 9:** వాజ్ పేయి స్ఫూర్తిని యువతలో నింపేలా 'అటల్ సందేశ్... మోదీ సుపరిపాలన' యాత్ర తలపెట్టిన బీజేపీ కార్యవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. (మంగళవారం) ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు చేపట్టే 'అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన' యాత్రలో పాల్గొనాలని నేతలకు పిలుపునిచ్చారు. రాజకీయ భీష్మునిగా భావించే అటల్ జీ శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషమన్నారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి నాంది పలికారని... ఆయన తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాదిని వేశాయని గుర్తుచేశారు. వాజ్ పేయి అజాత శత్రువు, ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారని అన్నారు.ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్ పేయి.. కష్టంతో ఎదిగి దేశానికి నాయకత్వం వహించారన్నారు. 9 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోందని సీఎం వెల్లడించారు. 18 ఏళ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని.. 1998లో పోఖ్రాన్%-%2 అణు పరీక్షలు జరిపి భారతదేశ శక్తిని చాటారని కొనియాడారు. కార్గిల్ యుద్ధంతో శత్రువుకు తిరుగులేని సమాధానం ఇచ్చారన్నారు. వాజ్ పేయి హయాంలో వచ్చిన స్వర్ణ చతుర్భుజి హైవే ప్రాజెక్టు దేశ దశ దిశ మార్చిందన్నారు. తనకు వ్యక్తిగతంగా కూడా ఆయనతో అనుబంధం ఉందని.. రాష్ట్రాభివృద్ధిలో ఆయన నాడు ఎంతో సహాయం చేశారని తెలిపారు. రాష్ట్రం కోసం ఏది అడిగినా కాదనేవారు కాదన్నారు.ప్రజలకు పనికొచ్చే పనులు ఏం చెప్పినా చేస్తారని.. పాలసీల రూపకల్పన గురించి చాలా త్వరగా నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. టెలీ కమ్యూనికేషన్ రంగం, విమానయాన రంగంలో సంస్కరణలకు నాంది పలికారన్నారు. సుపరిపాలన ఏ విధంగా ఉండాలో ఎన్టీఆర్, వాజ్ పేయిను చూస్తే అర్థమవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ కూడా విశిష్టమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని... పట్టుదల, అనునిత్యం మంచి చేయాలనే ఆలోచనతో ఉండేవారని ముఖ్యమంత్రి అన్నారు. నాడు అణు పరీక్షలు అయినా, నేడు సింధూర్ అయినా... నాడు చతుర్భుజి అయినా నేడు సాగరమాల అయినా అవి ఎన్డీయే పాలనలో విజయవంతమైన కార్యక్రమాలని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా దేశాన్ని 2047కు నెంబర్ వన్ చేసేందుకు పని చేస్తున్నారన్నారు. 2047 నాటికి ఇండియా, ఇండియన్స్ నెంబర్ స్థానానికి వెళ్తారని ధీమా వ్యక్తం చేశారు. వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొని విజయవంతం చేయాలని... 'అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన' కార్యక్రమాన్ని విజయంతం చేయాలని నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# ప్రాజెక్ట్ వైజ్ ల్యాండ్ పూలింగే. ఫేజ్ వైజ్ కాదు



**అమరావతి, డిసెంబర్ 9:** అమరావతిలో లే అవుట్ రోడ్‌లు అన్ని ప్రాంతాల్లో ప్రారంభమయ్యాయని... అనుకున్న సమయానికే పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. (మంగళవారం) రాజధానిలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఇచ్చిన ప్లాట్‌లలో మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో డ్రైనేజ్‌లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి అవుతాయని చెప్పారు. సీడ్ యాక్సిస్ రహదారిని మంగళగిరి రహదారికి అనుసంధానించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు.అవసరమైన ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసమీకరణ చేపడతామన్నారు. లంక భూములు, అసైన్డ్ భూముల్ని సమీకరణకు తీసుకున్న వారి సమస్యను వచ్చే మంత్రివర్గ సమావేశంలో పరిష్కరిస్తామని తెలిపారు. రైతులకు ఇచ్చిన ప్లాట్ లు ఉన్న 11, 8 జోన్ల లో మినహా అమరావతి పరిధిలోని 29 గ్రామాల పరిధిలో పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.66వేల ప్లాట్స్‌లో 7వేల ప్లాట్స్ మాత్రమే ఇంకా రిజిస్ట్రేషన్‌లు చేయాల్సి ఉందని తెలిపారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్‌ను రోజుకు 30 నుంచి 60 మంది చేసుకుంటున్నారని చెప్పారు. 450 మంది రైతులకు ఇవ్వాల్సిన 1891 ఫ్లాట్స్‌లో కుటుంబ సభ్యుల సమస్యలు ఉన్నవి ఉన్నా యన్నారు. విదేశాల్లో ఉన్న వాటితో పాటు ఇతరత్రా రిజిస్ట్రేషన్‌లు రోజుకు వెయ్యి చేసేలా అధికారులను అందుబాటులో పెట్టామన్నారు. రైతులు ముందుకొచ్చి ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి కోరారు. 11, 8 జోన్‌లలో పనులు తొందరలోనే ప్రారంభిం చినున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ వైజ్ ల్యాండ్ పూలింగ్ అనుకున్నా మని....ఫేజ్ వైజ్ కాదని మంత్రి నారాయణ పేర్కొన్నారు.కాగా.. రాజధానిలో పర్యటించిన మంత్రి నారాయణ.. సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులు, గుంటూరు ఛానల్‌పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, రైతుల ప్లాట్లలో జరుగుతున్న మౌలిక వసతుల కల్పన పనులను పరిశీలించారు. మంతి నారాయణతో పాటు ఏడీసీ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి, ఇంజినీర్లు పర్యటనలో పాల్గొన్నారు.

# అమెరికా టూర్‌లో లోకేష్ బిజీ ఓప్స్ ర్యాంప్ సీఈవోతో కీలక చర్చలు



**అమరావతి/శాన్ ఫ్రాన్సిస్కో, డిసెంబర్ 9:** అమెరికా పర్యటనలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు.ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో లు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ స్పందిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 5000 సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు.అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిర్ణీత సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు.మీ ప్రతిపాదనలు పరిశీలిస్తాం: అరుణ్ కుమార్తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, , రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు.

# సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీ



**అమరావతి:**ప్రధాని నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాస పాత్రుడైతే, సిసలైన విశ్వాస ఘాతకుడు నరేంద్ర మోదీ అని విమర్శించారు. దేశ మొదటి ప్రధానిపై మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమర యోధులను, దేశ చరిత్రను తీవ్రంగా అవమానించినట్లే అని పేర్కొన్నారు. లౌకిక ప్రజాస్వామ్యాన్ని దెబ్బకొడుతునట్లే అని స్పష్టం చేశారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా మత విద్వేషాలను రెచ్చగొట్టినట్లే అని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం కోసం 12 ఏళ్లు జైలు శిక్ష భరించిన నెహ్రూ మీద.. సిద్ధించిన స్వాతంత్ర్యంలో 12 ఏళ్లుగా పదవిలో ఉంటూ రాజభోగం అనుభవిస్తున్న మోదీ మాట్లాడడం సిగ్గుచేటు అని వైఎస్ షర్మిల విమర్శించారు. మోదీ మాటలు దెయ్యాలు వేదాలు వర్ణించడంతో సమానమని అన్నారు. బ్రిటీష్ పాలన అంతానికి జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పూర్వీకులు ఎక్కడ అని ప్రశ్నించారు. మత ఛాందస వాదులు ఏనాడైనా వందేమాతరం ఉచ్చరించారా అని నిలదీశారు. కనీసం ఎప్పుడైనా జాతీయ పతాకానికి సెల్యూట్ కొట్టిందా అని ప్రశ్నించారు. 2002 వరకు కేంద్ర కార్యాలయంపై మూడు రంగుల జెండా ఎగిరిందా అని అడిగారు.బెంగాల్ ఎన్నికల కోసం ప్రజల మధ్య మరోసారి విభజన తెచ్చేందుకు, విచ్ఛిన్నకర శక్తులను ఉసిగొల్పేందుకు జాతీయ గీతాన్ని వాడుకుంటున్నారని వైఎస్ షర్మిల ఆరోపించా రు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రను పూర్తిగా వక్రీకరిస్తున్నారని అన్నారు. వ్యవస్థల మీద బీజేపీ అజమాయిషీ చర్చ రాకుండా నెహ్రూజీని దోషిగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. విభజించు పాలించు సిద్ధాంతాలను మళ్లీ ఆచరి స్తున్న మోదీ మరో అభినవ బ్రిటీషర్ అని వ్యాఖ్యానించారు. జాతీయగీతాన్ని, వందేమాతర స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టంచేశారు.

బుధవారం, డిసెంబర్ 10, 2025 | TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక | 4

# బీఎల్ఓలను బెదిరించడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం- అరాచకానికి దారితీస్తుందని వ్యాఖ్య



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) 2.0లో భాగంగా పనిచేస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్ఓ), ఇతర అధికారులు, బంగాల్ సహా ఇతర రాష్ట్రాల్లో బెదిరింపులకు గురవుతుండడాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి కేసులను తమ దృష్టికి తీసుకురావాలని ఎన్నికల కమిషన్ (ఈసీ)ని కోరింది. లేకుంటే 'ఇది అరాచకానికి దారితీస్తుంది' అని వ్యాఖ్యానించింది.వాస్తవానికి ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్ 2.0కు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం సహకరించడం లేదు. దీనిని తీవ్రంగా పరిగణించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పోల్ ప్యానల్‌కు సూచించింది."ఎస్ఐఆర్‌కు సహకరించకపోవడం, బీఎల్ఓల పనికి ఆటంకాలు కలిగించడం, బెదిరించడం లాంటి ఘటనలను మా దృష్టికి తీసుకురండి. మేము వారికి తగిన ఉత్తర్వులు జారీ చేస్తాం" అని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీకి ధర్మాసనం చెప్పింది.పోలీసులను వాడతాం! రాకేశ్ ద్వివేదీ తన వాదనలు వినిపిస్తూ, 'పరిస్థితి మరింత తీవ్రమైతే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని పోలీసులను తమ డిప్యుటేషన్ కిందకు తీసుకురావడం తప్ప ఈసీకి మరో మార్గం లేదని' అన్నారు. అయితే 'ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే వరకు పోలీసులను ఈసీ తన అధికార పరిధిలోకి తీసుకోలేదని' జస్టిస్ బాగ్చి స్పష్టం చేశారు.దీనితో 'ఎస్ఐఆర్ విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలు, ఇతర అధికారులను బెదిరింపులకు గురిచేసినప్పుడు, అలాంటి సమస్యలను పరిష్కరించడానికి ఎలక్షన్ కమిషన్‌కు అన్ని రాజ్యాంగ అధికారాలు ఉన్నాయని' రాకేశ్ ద్వివేది అన్నారు. 'ఎలాగైనా పరిస్థితులను చక్కదిద్దండి లేకపోతే అది అరాచకానికి దారితీస్తుంది. ఇది తీవ్రమైన సమస్య' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.ఇక బంగాల్‌లో తీవ్ర ఒత్తిడికి గురికావడం వల్లే బీఎల్?ఓలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే వాదనను రాకేశ్ ద్వివేదీ తోసిపుచ్చారు. బీఎల్ఓలు ఒత్తిడికి గురవుతున్నారనే ప్రశ్నే లేదని పేర్కొన్నారు. ఎందుకంటే బీఎల్ఓలు రోజుకు 6 లేదా 7 ఇళ్లను, 30 నుంచి 35 మంది ఓటర్ల వివరాలను మాత్రమే తీసుకుంటారని చెప్పారు.దీనితో "బీఎల్?ఓలు చేసేది డెస్క్? పని కాదు. వాళ్లు ఇంటింటికీ వెళ్లి, ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నింపాల్సి ఉంటుంది. ఆపై దానిని అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇది పైకి కనిపించేంత సులభమైన పనికాదు" అని జస్టిస్ బాగ్చి అన్నారు.ఇక పిటిషనర్ సనాతని సంసద్, ఇతరుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది వి.గిరి తన వాదనలు వినిపిస్తూ, ఎస్ఐఆర్ పని చేస్తున్న బీఎల్?ఓలను, ఇతర అధికారులను హింసిస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాదు వారిని రక్షించాలని ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# ప్రయాణికుల భద్రతపై రాజీపడే ప్రసక్తి లేదు



ఎంత పెద్ద విమానయాన సంస్థ అయినా ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదన్నారు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు. ఇండిగో సంక్షోభంపై లోక్‌సభలో మాట్లాడిన ఆయన, దీనికి ఇండిగో బాధ్యత వహించాలని చెప్పారు. సేవలు క్రమంగా సాధారణస్థితికి చేరుతున్నాయని లోక్ సభకు వెల్లడించారు. రద్దయిన విమానాలకు సంబంధించిన రిఫండ్, లగేజీ విషయాలతో పాటు ఎయిర్‌పోర్టుల్లో రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆయన వివరించారు."రోస్టరింగ్ అంశంపై ఇండిగోలో సమస్య తలెత్తింది. ఇండిగో సాఫ్ట్‌వేర్ సమస్యపై విచారణకు ఆదేశించాం. ప్రయాణికుల భద్రతపై రాజీపడే ప్రసక్తి లేదు. ప్రయాణికులు ఇబ్బంది పడితే యాజమాన్యాలే బాధ్యత వహించాలి. జవాబుదారీగా వ్యవహరించాల్సిన బాధ్యత యాజమాన్యానిదే. ఎంత పెద్ద సంస్థ అయినా, ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదు.పైలట్ల కొరత నివారించేందుకు శాస్త్రీయంగా రివైజ్డ్ ఫ్లైట్ టైమ్ లిమిటేషన్ అమలు చేశాం. ప్రయాణికుల భద్రతకు ఈ సంస్కరణలు తప్పనిసరి. వీటిపై రాజీపడే ప్రసక్తే లేదు. ప్రభుత్వం బలమైన, పోటీతత్వ విమానయాన పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని నిశ్చయించుకుంది. అంతకుముందు సంబంధిత భాగస్వాములను సంప్రదించిన తర్వాత డీజీసీఏ దశలవారీగా ఆ ప్రణాళికను అమలుచేసింది. ఈ నిబంధనను అమలు చేసేందుకు ఇండిగో సమ్మతి తెలిపింది. శీతాకాల షెడ్యూల్ సన్నద్ధతను నిర్ధారించింది. కానీ అంతర్గత రోస్టరింగ్ అంతరాయాల కారణంగా పెద్దసంఖ్యలో సర్వీసులను రద్దుచేయటం వల్ల వేలాదిమంది ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. పౌర విమానయాన శాఖ సూచన మేరకు డీజీసీఎం దర్యాప్తునకు ఆదేశించింది. ఇండిగో సీఈవో, సీవోవోలకు షోకాజు నోటీసులు ఇచ్చాం. విమానాల షెడ్యూల్‌ను మార్చాలని, సిబ్బందిని పెంచాలని, ప్రయాణికుల సేవలు మెరుగుపర్చాలని, ఆలస్యం చేయకుండా విమానాల రాకపోకలను సాధారణస్థితి తేవాలని సూచించాం. "

**– కె.రామ్మోహన్‌నాయుడు, పౌర విమానయాన శాఖ మంత్రి**

'దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎయిర్‌పోర్టుల్లో సాధారణ పరిస్థితులు'ఇండిగో ఎయిర్‌లైన్స్ సేవలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నట్లు పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు లోక్‌సభలో చెప్పారు. "ఇండిగోలో తలెత్తిన సంక్షోభం వేగంగా సాధారణ పరిస్థితికి చేరుకుంటుంది. డిసెంబర్? 5న కేవలం 706 ఇండిగో విమాన సర్వీసులు నడవగా, సోమవారం దాదాపు 1,800 విమాన సర్వీసులను నడిపింది. ప్రస్తుత ఇండిగో సంక్షోభం క్రమంగా సాధారణ స్థితికి వస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎయిర్?పోర్టుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి." అని అన్నారు.ఇండిగో శీతాకాల విమానాల సంఖ్యలో 5శాతం కోతవందల సంఖ్యలో సర్వీసుల రద్దు, అంతరాయాల నేపథ్యంలో పౌర విమానయాన శాఖ డైరెక్టరేట్ జనరల్–ఇండిగో శీతాకాల విమానాల సంఖ్యలో 5శాతం కోత విధించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా అధిక డిమాండ్, అధిక ఫ్రీక్వెన్సీ ఉన్న మార్గాల్లో సర్వీసులను తగ్గించినట్లు తెలిపింది. సవరించిన విమానాల షెడ్యూల్‌ను బుధవారం సాయంత్రం 5గంటలకల్లా సమర్పించాలని ఇండిగోను ఆదేశించింది. ప్రస్తుతం ఇండిగో ఎయిర్‌లైన్స్ 2వేల 2వందల సర్వీసులను నడుపుతోంది.

# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో భాగమే మా పౌరులను వేధించరని చైనా హామీ ఇవ్వాలి



**అరుణాచల్ ప్రదేశ్** :అంశంపై భారత్ వైఖరిని విదేశాంగ మంత్రిత్వ శాఖ మరోసారి స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమే అని విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. భారత్? పౌరులను వేధించబోమని చైనా భరోసా కల్పించాలని అన్నారు. అరుణాచల్ ప్రదేశ్ మహిళను షాంఘై ఎయిర్ పోర్టులో అధికారులు ఇబ్బంది పెట్టిన ఘటన గురించి ప్రస్తావిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'మేం చాలా సార్లు చెప్పాం. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో భాగమే. భవిష్యత్తులో కూడా అలాగే ఉంటుంది. ఇందులో ఎటువంటి జోక్యం కోరుకోవడం లేదు. ఇటీవల షాంఘై విమానాశ్రయ జరిగిన ఘటనపై మేం పూర్తిగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. చైనా అధికారులు భారత పౌరులను ఎంపిక చేసి లక్ష్యంగా చేసుకోవడం, అన్యాయంగా నిర్బంధించడం, వేధించడం జరగకుండా హామీ ఇవ్వాలి. అంతర్జాతీయ విమాన ప్రయాణ నిబంధనలను చైనా గౌరవించాలి. చైనా వెళ్లే లేదా అక్కడ ప్రయాణించే భారత పౌరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి' అని జైస్వాల్ సూచించారు.నవంబర్ 21న మా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ అనే మహిళ లండన్ నుంచి జపాన్‌కు వెళ్లే విమానం ఎక్కారు. అయితే ట్రాన్సిట్ హాల్ట్ కోసం అది చైనాలోని షాంఘైలో దిగిన తన పాస్‌పోర్ట్‌ను అధికారులు తనిఖీ చేశారని చెప్పారు. అందులో తాను పుట్టిన రాష్ట్రం పేరు అరుణాచల్ ప్రదేశ్ ఉంటడం చూసిన ఇమిగ్రేషన్ అధికారులు ఈ పాస్‌పోర్ట్ చెల్లదని ప్రకటించారని ఆమె ఆరోపించారు. వారు ఆ ఈశాన్య రాష్ట్రాన్ని చైనాలో భాగమని పట్టుబట్టారన్నారు. ఇమిగ్రేషన్ అధికారులు, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనవైపు చూసి నవ్వారని, చైనీస్ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోమని హేళన చేశారని ఆమె వాపోయారు. చెల్లుబాటు అయ్యే వీసా ఉన్నా కూడా తన పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారని, జపాన్ వెళ్లే విమానం ఎక్కనివ్వలేదని వెల్లడించారు. తనను ట్రాన్సిట్ ఏరియాకే పరిమితం చేశారని, మళ్లీ టికెట్లు బుక్ చేసుకోనివ్వలేదని, చివరకు ఆహారం కొనేందుకు కూడా అంగీకరించ లేదన్నారు. చివరికి బ్రిటన్‌లోని ఓ ఫ్రెండ్ ద్వారా షాంఘైలోని భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాతే తనకు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

**యూకేకు మద్దతు ఇస్తాం : రణ్‌ధీర్ జైస్వాల్**

నిషేధిత సంస్థ బబ్ర్ ఖల్సాతో సంబంధం ఉన్న ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాద నెట్‌వర్క్‌లపై ఆంక్షలు విధించాలన్న యూకే ప్రభుత్వ నిర్ణయాన్ని రణ్‌ధీర్ జైస్వార్ స్వాగతించారు. ఇది ఉగ్రవాదం, తీవ్రవాదంపై ప్రపంచ పోరాటాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. అక్రమ ఆర్థిక ప్రవాహాలను, అంతర్జాతీయ నేర నెట్?వర్క్‌లను అరికట్టడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. ఇటువంటి వ్యక్తులు భారత్?, యూకేకు మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు ముప్పు కలిగిస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో యూకేతో కలిసి పని చేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు పాకిస్థా న్– అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో జరుగుతన్న ఘర్షలపై స్పందిం చారు. సరిహద్దు ఘర్షణల్లో అఫ్గాన్ పౌరులు మరణించినట్లు వచ్చిన నివేదికలను చూసామని అన్నారు. పాక్ దాడులను తీవ్రం గా ఖండించారు.సమగ్రత, సార్వభౌమత్వం, స్వతంత్రతకు భారత్ మద్దతును పునరుద్ఘాటించారు.

# ఆర్ఎస్ఎస్ ఎజెండాను ప్రభుత్వం అమలు చేస్తోంది



న్యూఢిల్లీ: రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఎజెండా అని, ఆ ఎజండానే ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై మంగళవారం నాడు లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతున్నారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థను సైతం ఆర్ఎస్ఎస్ తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని విద్యావ్యవస్థను మార్చేశారని, దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యతిరేకులను ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఈసీని వాడుకుంటున్నారని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు కావడం లేదని రాహుల్ ఆరోపించారు. ఈసీ నియామకంలో మోదీ, అమిత్‌షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్లకు మోదీ, అమిత్‌షా బహుమతులిస్తున్నారని, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపణలు గుప్పించారు. కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మక్కయ్యాయని, తాను నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని అన్నారు. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతున్నానని చెప్పారు.ఎన్నికల సంస్కరణలపై కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్, హరియాణాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు. అందులో మొదటి ప్రశ్న.. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది..? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా..? రెండో ప్రశ్న.. ఎస్ఐఆర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న వేళ ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..? మూడో ప్రశ్న.. ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి..? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా..? ఈ మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.పోలింగ్ తర్వాత 45 రోజులకు సీసీ ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధించిన ఆధారాలన్నీ ప్రజల ముందుకు తీసుకువచ్చినప్పటికీ వాటిపై ఈసీ తమకు సమాధానం ఇవ్వలేదని చెప్పారు.ఎన్నికల సీసీ ఫుటేజ్‌ను ధ్వంసం చేశారని, ఫేక్ ఓట్లపై ఈసీ క్లారిటీ ఇవ్వలేదని చెప్పారు. తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటికీ ఈసీ సమాధానం ఇవ్వలేదని అన్నారు.

# మా రక్తంలో కన్నడ ఉంది ఆ పాఠశాలలను మూసే ప్రసక్తే లేదు



**బెంగళూరు:** 'మా రక్తంలో కన్నడ ఉంది.. అదే మా శ్వాస అని ఎట్టి పరిస్థితుల్లోనూ కన్నడ పాఠశాలలను మూసే ప్రసక్తే లేదు' అని ప్రాథమిక విద్యాశాఖ మంత్రి మధుబంగారప్ప అన్నారు. పరిషత్ ప్రశ్నోత్తరాల వేళ చిదానందగౌడ ప్రశ్నకు సమాధానంగా ప్రస్తుత విద్యాసంవత్సరంలో 900 ప్రభుత్వ పాఠశాలలను కర్ణాటక పబ్లిక్ స్కూల్స్‌ను ఉన్నతీకరిస్తున్నామని, రానున్న రోజుల్లో అన్ని గ్రామపంచాయతీల్లోనూ కర్ణాటక పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభిస్తామన్నారు. కన్నడ పాఠశాలలను మూసేసే ప్రసక్తే లేదన్నారు. బడ్జెట్‌లో 500 పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తామని ప్రకటించామని, అందుకు అనుగుణంగానే 309 పాఠశాలలు ప్రగతి దశలో ఉన్నాయన్నారు.2.72 లక్షలమంది పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్నారన్నారు. ఉపాధ్యాయులు లేని కారణంగా గెస్ట్ రూపంలో నియమించుకున్నామన్నారు. ప్రతి పబ్లిక్‌స్కూల్‌లో 1200 మంది విద్యార్థులకు అవసరమైన సౌలభ్యాలు ఉండేలా నిర్మిస్తామన్నారు. సభ్యులు జగదేవ్ గుత్తేదార్, కేశవ్‌ప్రసాద్‌లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు బూట్లు, సాక్సుల కోసం రూ.111.88 కోట్లు విడుదల చేశామన్నారు. 44,525 పాఠశాలలకు గ్రాంట్లు విడుదల అయ్యాయన్నారు.

# టీవీకే అధినేత విజయ్ సభలో గన్ కలకలం



**తమిళనాడు:** తమిళ ఇండస్ట్రీలో స్టార్ హీరోలుగా ఒక వెలుగు వెలిగిన వాళ్లు తర్వాత రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి తమదైన మార్క్ చాటుకున్నారు. వారి బాటలోనే నడుస్తూ స్టార్ హీరో విజయ్ తమిళగ వెట్రి కళగం పార్టీ స్థాపించిన విషయం తెలిసిందే. ఇటీవల కరూర్‌లో తొక్కిసలాట జరిగిన తర్వాత, టీవీకే అధినేత విజయ్ (మంగళవారం) పుదుచ్చేరిలో తొలిసారిగా బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభా వేదిక వద్దకు ఓ వ్యక్తి తుపాకీతో రావడం గమనించిన పోలీసులు వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వ్యక్తి పేరు డేవిడ్ అని, తమిళనాడు శివగంగై జిల్లా నివాసి అని తెలుస్తోంది. డేవిడ్ టీవీకే పార్టీ పుదుచ్చేరి జిల్లా కార్యదర్శి ప్రభు పర్సనల్ సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. మెటల్ డిటెక్టర్ గేట్ వద్ద రొటీన్ చెకప్ చేస్తున్న సమయంలో పోలీసులు తుపాకిని కనుగొన్నారు. అతన్ని కస్టడీలోకి తీసుకుని దీని వెనుక ఏదైనా కుట్ర కోణం దాగి ఉందా అని విచారిస్తున్నారు.ఈ ఘటన తర్వాత పుదుచ్చేరి పోలీసు ఉన్నతాధికారులు అలర్ట్ అయ్యారు. విజయ్ నిర్వహించే సభా వేదిక వద్ద అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీనియర్ ఎస్పీ ఆర్.కలైవానన్ తెలిపారు. కాగా, పోలీసులు మొదట ఈ రోడ్ షోకి అనుమతి ఇవ్వలేదు. తర్వాత కఠిన షరతులతో అనుమతి లభించింది.

# 156 మిలియన్ల డాలర్ల అవినీ ఫైనాన్షియల్ కంపెనీ మాజీ మేనేజర్‌కు మరణశిక్ష అమలు



**బీజింగ్:** చైనాలో మాజీ బ్యాంక్ మేనేజర్‌కు మరణశిక్ష అమలు చేశారు. చైనా హురాంగ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లో జనరల్ మేనేజర్‌గా చేసిన బాయ్ తియాన్‌హుయికి ఇవాళ ఉదయం మరణశిక్ష అమలు చేశారు. మేనేజర్ పదవిలో ఉన్న సమయంలో తియన్‌హుయి సుమారు 156 మిలియన్ల డాలర్ల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చైనా అధ్యక్షుడు జీ పిన్‌పింగ్ చాన్నాళ్ల నుంచి అవినీతి వ్యక్తులను శిక్షిస్తున్నారు. హురాంగ్ సంస్థకు చెందిన మాజీ చైర్మెన్ లాయి జియామిన్‌కు కూడా అవినీతి కేసులో మరణశిక్ష అమలు చేశారు. అతను సుమారు 253 మిలియన్ల డాలర్ల అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.హురాంగ్ కంపెనీకి చెందిన అనేక మంది ఎగ్జిక్యూటివ్స్ కూడా అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు. తియాంజిన్ నెంబర్ 2 పీపుల్స్ కోర్టు ఆదేశాల ప్రకారం బాయ్‌కి మరణశిక్ష అమలు చేశారు. సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిన తర్వాతనే ఇవాళ తీర్పును అమలు చేశారు. బాయ్ వ్యక్తిగత ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. మరణశిక్షను వ్యతిరేకిస్తూ దాఖలు చేసుకున్న అప్పీల్‌ను ఫిబ్రవరి 2024లో కొట్టిపారేశారు. 2014 నుంచి 2018 వరకు వివిధ హోదాల్లో బాయ్ పనిచేశారు.

# ఘోర అగ్నిప్రమాదం 20 మంది మృతి



**ఇండోనేషియా :** ఇండోనేషియా లో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. రాజధాని జకర్తా లోని ఏడంతస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు మరణించారు. అనేక మంది గాయపడ్డారు.స్థానిక మీడియా కథనాల ప్రకారం.. జపనీస్ డ్రోన్ సంస్థ టెర్రా డ్రోన్ కార్పొరేషన్ బిల్డింగ్‌లో మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తొలుత మొదటి అంతస్తులో మంటలు చెలరేగగా.. కాసేపటికే అవి భవనం మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకూ 20 మంది మరణించినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపుచేసినట్లు చెప్పారు. భవనంలోని పలువురు కార్మికులు పై అంతస్తుకు చేరుకొని నిచ్చెనల సాయంతో తప్పించుకున్నట్లు సదరు అధికారులు వివరించారు. ప్రమాదానికి సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

TGTEL/25/A3750
... నిజమే ...
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# గుదిబండగా మారిన వీసాల జారీ

ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఘుళిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కువగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీలకంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీయ విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య కాలంలో జారీ అయిన ఎఫ్-1 (అకాడమిక్) (ఎఫ్-1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసాలు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్-19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారంభమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్ వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై




పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం.. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యాలయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023-24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్-1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది.

# మహాలక్ష్మితో మహిళా సాధికారత






సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం డిసెంబర్ 9న శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా 'మహాలక్ష్మీ పథకం' ప్రారంభమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అత్యంత చరిత్రాత్మక నిర్ణయాల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సదుపాయం ముందుంది. ఈ పథకం మహిళల ఆర్థిక స్వాతంత్ర్యానికి ఒక ధైర్యమైన అడుగు. ఈ రెండు సంవత్సరాల్లో తెలంగాణ మహిళల జీవన విధానాన్ని ఇది మార్చేసింది. ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, కుటుంబ బాధ్యతలు వంటివి ఏవైనా కావచ్చు, మహిళలకు ఇది నిజమైన స్వేచ్ఛను అందించింది. వారి కలల దూరం తగ్గి, అవకాశాలు దగ్గరయ్యాయి. గ్రామాల నుంచి కూడా రాజధానికి మహిళలు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉద్యోగాలు చేస్తున్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 252 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా సగటున రోజుకు 30 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారు. 2025 జూలై 21 వరకు 199.6 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారు. ఇప్పటికే రూ.8,402 కోట్లు వారు ఆదా చేసుకున్నారు. మరిన్ని గణాంకాలు చూస్తే, 2025 జూలై 22 నాటికి 200 కోట్లు జీరో%-%ఫేర్ టికెట్లు జారీ అయ్యాయి. ఈ పథకం ప్రారంభమైన తర్వాత, టీజీఎస్ఆర్టీసీ బస్సుల ఆక్యుపెన్సీ రేషియో 69 శాతం నుంచి 94 శాతానికి పెరిగింది. మొదటి 11 రోజుల్లో 62శాతం ప్యాసింజర్లు మహిళలే. రోజుకు 51 లక్షల మంది చొప్పున మొత్తం ప్రయాణికుల్లో 27 లక్షలు జీరో%-%ఫేర్ టికెట్లు జారీ అయ్యాయి. ఇది మహిళలకు మాత్రమే కాదు, టీజీఎస్ ఆర్టీసీకి కూడా ఆర్థిక బలోపేతం. ఆర్టీ?సీ రోజువారీ రెవెన్యూ రూ.12%-%15 కోట్ల నుంచి రూ.18%-%19 కోట్లకి చేరింది. దేవాలయాల రూట్లలో ప్రయాణం 82 శాతం పెరిగింది. మహాలక్ష్మి పథకం కింద 8,459 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించింది.ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నది. ఇప్పటి వరకు 152 బస్సులకు వారు యజమానులుగా ఉన్నారు. రానున్న కొద్ది రోజుల్లో మరో 448 బస్సులు మహిళా సంఘాల ద్వారా నడవనున్నాయి.నేను రవాణాశాఖ బాధ్యత తీసుకున్న తర్వాత టీజీఎస్ఆర్టీసీలో స్థిరత్వం, ఉద్యోగుల సంక్షేమం, సేవల మెరుగుదలపై దృష్టి పెట్టాను. కొత్త బస్సులు, కొత్త రూట్లు, ఆధునిక సేవలు.. మహాలక్ష్మి స్కీమ్‌తో పాటు రవాణా రంగాన్ని మరింత ప్రజాకేంద్రంగా మలుస్తున్నాం. 9,384 బస్సులతో నడుస్తున్న ఆర్టీసీ, మహాలక్ష్మి ప్రభావంతో 97 బస్ డిపోల్లో పూర్తి ఆక్యుపెన్సీ సాధించింది. ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్, పెన్షన్‌లు పెంచి, సంక్షేమాన్ని బలపరిచాం. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు.ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పాటయిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. శ్రీమతి సోనియాగాంధీ, రాహూల్‌గాంధీల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అద్దంపట్టి, రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో పయనింపజేస్తోంది. ఈ కాలంలో మహిళలు, సామాన్య కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించింది. దీర్ఘకాలికంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలపరిచే విధానాలు, పథకాలను మా ప్రభుత్వం తీసుకొచ్చింది. రైతు సంక్షేమం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ, బీసీల సంక్షేమం, అభివృద్ధి లాంటివి ప్రజల జీవితాల్లో అభివృద్ధికరమైన మార్పును తీసుకువచ్చాయి. మహాలక్ష్మి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తెలంగాణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. రూ.500కి గ్యాస్ అందిస్తున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు అనేక పథకాలు అమలుచేస్తున్నది. వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తోంది. మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు... ఇలా ఎన్నో పథకాలు వారు ఆర్థిక వృద్ధిని సాధించేలా అమలుచేస్తోంది.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆమె చేసిన త్యాగమయ స్ఫూర్తితో ఆమె నాయకత్వంలో, ప్రజల కోసం, దేశం కోసం ఇక ముందూ మరింత నిబద్ధతతో, బాధ్యతతో, ప్రేమతో తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సేవ చేస్తాం. శ్రీమతి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు %-% ఆమె స్ఫూర్తి ఎప్పటికీ మనకు మార్గదర్శకం!

– పొన్నం ప్రభాకర్ రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి

# టెట్ అంటే భయమెందుకు..?




ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన ఉపాధ్యాయ అర్హతా పరీక్ష (టెట్) ఇప్పుడు దేశవ్యాప్తంగా మళ్లీ చర్చనీయాంశమైంది. విద్యారంగం భవిష్యత్తును ప్రభావితం చేసే ఈ పరీక్షను నిర్బంధంగా కొనసాగించాలని చెపుతూ "టెట్ అనేది విద్యా నాణ్యతకు కనీస హామీ. రాష్ట్రాలు దానిని తప్పించుకోవడానికి ప్రయత్నించకూడదు. ప్రతీ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా టెట్ పరీక్షలో అర్హత సాధించాలి. గరిష్ఠంగా రెండేళ్లలో అర్హత సాధించకపోతే ఉద్యోగం నుంచి పదవీ విరమణ పొందాలి" అని దేశ సర్వోన్నత న్యాయస్థానం సెప్టెంబరు 1న తీర్పు ఇచ్చింది. కోర్టు వ్యాఖ్యలు, నిజానికి దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలలో ఉన్న లోపాలను బట్టబయలు చేశాయి. నిరంతరం నేర్చుకునే తపన ఉన్న ఉపాధ్యాయుడే నాణ్యమైన విద్యను అందించి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుతాడని సుప్రీంకోర్టు విస్పష్టంగా పేర్కొంది.దేశ విద్యావ్యవస్థలో కొనసాగుతున్న అతిపెద్ద లోపాన్ని గుర్తించి చరిత్రాత్మక తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టును దేశవ్యాప్తంగా మేధావులు, విద్యావేత్తలు అభినందిస్తుండగా.. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు వ్యతిరేకిస్తుండటం శోచనీయం. కొన్ని ఉపాధ్యాయ సంఘాలు మాత్రం టెట్ అనవసరం.. అనుభవమే ప్రధాన అర్హత. దీంతో ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరుగుతుంది అంటూ వ్యతిరేకిస్తున్నారు. తీర్పు సమీక్షించాలంటూ తెలంగాణలోని ప్రముఖ ఉపాధ్యాయ సంఘం టీఎస్‌యూటీఎఫ్ ఇప్పటికే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. మరో సంఘం పీఆర్టీయు కేంద్ర మంత్రులను కలిసి టెట్ అర్హత రద్దుచేయాలని, దీనికోసం విద్యాహక్కు చట్టాన్ని సవరించాలని కోరుతోంది. టెట్ అర్హత రద్దు చేయకపోతే ఉద్యమిస్తామని ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు ఇప్పటికే ప్రకటించాయి. సుప్రీంకోర్టు తీర్పును వారు వ్యతిరేకించడం వెనక ఒక్క సహేతుమైన కారణం కూడా లేదు. ఉపాధ్యాయుడిగా అపారమైన అనుభవం ఉన్నవారికి పరీక్ష రాయడం అంటే భయం ఎందుకు? నాణ్యతా ప్రమాణం పెట్టడంలో తప్పేమిటి? ఉపాధ్యాయులకు జీవితంలో ఒక పరీక్ష నిర్వహిస్తే వచ్చే ఇబ్బంది ఏమిటి..? ఈ ప్రశ్నలకు సంఘాల వద్ద కూడా సమాధానం లేదు.ప్రపంచమంతా గురువులను మరింత నైపుణ్యమైన బోధకులుగా తీర్చిదిద్దుతున్నది. విద్యారంగంలో అత్యున్నత ప్రమాణాలతో ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్న ఫిన్లాండ్‌లో ఐదేళ్ల మాస్టర్స్ డిగ్రీ ఉన్నవారే బోధనకు అర్హులు. గురువుల నైపుణ్యాలు, విద్యా బోధనను అంచనా వేసేందుకు ప్రతి ఏటా ప్రత్యేక పరీక్షలు నిర్వహించి వారి నైపుణ్యాలను అంచనా వేస్తారు. ప్రభుత్వ అంచనాల మేరకు రాణించని గురువులను బోధనకు అనర్హులుగా ప్రకటిస్తారు. సింగపూర్‌లో ఉపాధ్యాయులు ప్రతి ఏటా కనీసం 100 గంటల ఉపాధ్యాయ శిక్షణ పొందడం తప్పనిసరి. జపాన్‌లో ఉపాధ్యాయులకు ఇచ్చిన బోధన లైసెన్స్‌ను ప్రతి పదేళ్లకు సమీక్షిస్తారు. వీరు రిఫ్రెషర్ కోర్సులు నేర్చుకోవడం తప్పనిసరి. అమెరికాలో టీచర్ లైసెన్స్‌ను ప్రతి మూడేళ్లకు వారి నైపుణ్యాలను గుర్తించిన తర్వాతే పునరుద్ధరిస్తారు. యూకేలోనూ ప్రతి ఏడాది టీచర్ల విద్యాబోధన సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. ఇలా ప్రపంచం అంతా విద్యారంగంలో సంస్కరణల వైపు పరుగులు పెడుతుంటే.. భారతదేశంలో దశాబ్దాల తర్వాత వచ్చిన ఒక చరిత్రాత్మక తీర్పును గురువులే వ్యతిరేకిస్తుండటం.. బహుశా ప్రపంచంలోనే ఎక్కడా కనిపించని విడ్డూరం.తెలంగాణలో ప్రతి ఏటా వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వం విద్యపై ఖర్చు చేస్తోంది. అయినా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై ప్రతి ఏటా వస్తున్న నివేదికలు నాణ్యతలేమిని ఎత్తిచూపుతున్నాయి. ఉన్నత పాఠశాలల విద్యార్థులు కనీసం చిన్నపాటి కూడికలు, తీసివేతలు చేయలేని దుస్థితి. కనీసం మాతృభాషలో అక్షరదోషం లేకుండా ఒక వాక్యం కూడా రాయలేకుండా ఉన్నారు. ఇలాంటి విద్యకు బాధ్యులెవరు? పాఠశాలకు పక్కా భవనాలు, మౌలిక వసతులు కల్పిస్తే విద్యలో నాణ్యత వచ్చేస్తుందా? ఎప్పుడో సంవత్సరాల క్రితం పోటీ పరీక్షలో విజయం సాధించి ప్రభుత్వ టీచర్‌గా ఎన్నికైతే.. ఇక తమకు పరీక్షలే పెట్టవద్దనడం ఎంతవరకు సమంజసం? విద్యలో నాణ్యత తగ్గటం వెనక ఉపాధ్యాయులకు బాధ్యత లేదా? విద్యార్థులు ప్రతీ ఏడాది పరీక్షలు రాస్తారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా**

**- కాంగ్రెస్ నేతలు దొమ్మాటి సాంబయ్య, బొచ్చు చందర్**



**పరకాల,డిసెంబర్9 :** కాంగ్రెస్ పార్టీ అధినేత, పార్లమెంట్ సభ్యురాలు సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పిసిసి మాజీ ఉపాధ్యక్షులు దోమ్మటి సాంబయ్య, హనుమకొండ కాంగ్రెస్ సేవాదాల్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ హాజరయ్యారు.మొదట కేక్ కట్ చేసి హనుమకొండ జిల్లా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం సాంబయ్య మాట్లాడుతూ పార్టీ అధినేత అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నామని వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తు, ప్రజల, పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే ఒకే ఒక్క కుటుంబం మొత్తం కూడా దేశం కోసం హత్యలకు గురైనారని, వారి త్యాగం చిరస్మరణీయమని అన్నారు. అలాంటి కుటుంబంలో నుంచి వచ్చిన సోనియా గాంధీని బీజేపీ నాయకులు ఎన్నో సార్లు అపనిందలు, అవమానాలు చేసిన నిలదొక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మెట్టినింటికి వచ్చి గాంధీ వారసత్వం ఎలా వుంటదని అవహేళన చేసిన మూరు?లు బీజేపీ నాయకులు. ఆనాడు దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పుడు కూడా మన్మోహన్ సింగ్ ను ప్రధానిగా చేసిన నాయకురాలు సోనియా గాంధీ అని బొచ్చు చందర్ అన్నారు. దేశంలో రూపాయి పతనం, ఇండిగో విమానాల రద్దును ప్రజల నుంచి ప్రజల తప్పుదోవ పట్టించేలా ప్రధాని మోడీ నెహ్రూను విమర్శించడం సరికాదన్నారు. దేశంలో జరుగుతున్న ఆర్థిక సంక్షోభం పై బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా దుమ్మటి కవిత, టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లక్కపేట మామునూరి రాజు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ క్రాంతి రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు నిట్టె బాలరాజ్, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ధూమాల కిషోర్, మాజీ వార్డ్ మెంబర్ దుమ్మాటి శ్రీనివాస్, చార్లె స్ దొమ్మాటి దాస్ యూత్ కాంగ్రెస్ అల్లం శ్రీరామ్, అల్లం సత్యనారాయణ, అల్లం రామరాజు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

**- తక్కువ డబ్బులతో ఎక్కువ బీమా**

**- పోస్టల్ శాఖ అవగాహన సదస్సులో సూపరింటెండెంట్ వీరభద్రస్వామి**




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 9 :** తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే పోస్టల్ శాఖ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నామా పురుషోత్తం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పోస్టల్ శాఖ అవగాహన సదస్సులో వీరభద్రస్వామి మాట్లాడారు. తపాలా శాఖలో అమలవుతున్న సేవింగ్స్, ఇన్సూరెన్స్ పథకాలను వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమాను పొందే అవకాశం తపాలాశాఖలో ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని అన్నారు. తపాలాశాఖ నుండి సేవింగ్స్, బ్యాంక్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ అకౌంట్, సుకన్య సమృద్ధి అకౌంట్ పథకాలు అమలవుతున్నాయన్నారు. సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ లో అకౌంట్ ను కేవలం 500 రూపాయలతో ప్రారంభించవచ్చని దీనివల్ల నాలుగు శాతం వడ్డీ, ఏటీఎం, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడి నుండైనా పోస్ట్ ఆఫీస్ ద్వారా జమతో పాటు డ్రా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రికరింగ్ డిపాజిట్ ద్వారా వంద రూపాయలు మొదలుకొని ఎంత వరకైనా ఐదేళ్లపాటు జమ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. సుఖన్య సమృద్ధి పథకం ద్వారా పదేళ్ల లోపు ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారు 250 రూపాయలతో ఖాతాను ప్రారంభించి 250 రూపాయల నుండి లక్షన్నర వరకు జమ చేయవచ్చని తెలిపారు. ఖాతా ప్రారంభించిన తేదీ నుండి 15 ఏళ్ల వరకు డబ్బులు జమ చేయాలన్నారు. ఆడపిల్లల వివాహం నాటికి నగదు డ్రా చేసుకోవచ్చు అని తెలిపారు. జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరికి యాక్సిడెంట్ పాలసీ వల్ల ఉపయోగం జరుగుతుందన్నారు. తొలుత 200 రూపాయలతో అకౌంట్ ఓపెన్ చేసి 550 రూపాయలు చెల్లిస్తే సంవత్సరానికి 10 లక్షల బీమా సౌకర్యం ఉంటుందన్నారు. 750 రూపాయలు చెల్లిస్తే 15 లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. తపాలా జీవిత బీమా గ్రామీణ తపాలా జీవిత భీమా ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల ద్వారా అత్యధిక బీమా ప్రయోజనాలు పొందవచ్చని వారు తెలిపారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాం నారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టులు తపాలా శాఖ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇలాంటి అవగాహన సదస్సుల ద్వారా వ్యక్తితో పాటు కుటుంబాలకు కూడా ఎంతో ఉపయోగ ఉంటుందని పేర్కొన్నారు. పది మంది ఇన్సూరెన్స్ పాలసిలను తీసుకున్నారు. ఈ సదస్సులో పోస్టల్ డిపార్ట్మెంట్ ఖమ్మం మేనేజర్ రాజేష్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా

# సమన్వయంతో వ్యవహరించాలి



**● పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 9 :** గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా జరిగేలా అభ్యర్థులు సమన్వయంతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. తిరుమలాయపాలెం మండలం ఎన్నికలలో సర్పంచ్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని కేశవాపురం క్రాస్ రోడ్లో గల అనూష ఫంక్షన్ హాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రజాస్వా మ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా సాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు జరుపుకోవాలని, ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెక్షన్ 163 అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని, సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఏసీపీ తిరుపతిరెడ్డి, సిఐ సంజీవ్, తిరుపతిరెడ్డి, ఎస్సై జగదీష్, లింగారెడ్డి పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మంద రవి కాంగ్రెస్‌లో చేరిక



**ములుగు, డిసెంబర్ 9 :** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం మహ్మద్ గౌస్‌పల్లి టిఆర్ఎస్ ములుగు మండల ఉపాధ్యక్షుడు మంద రవి మంగళవారం మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పిన నాయకులు ఆయనను హర్షాతిరేకాలతో పార్టీ గూటికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ బాలోత్ రవిచంద్ర మాట్లాడుతూ మంద రవి సొంత గూటికి చేరడం మా కాంగ్రెస్ శ్రేణులకు చాలా ఆనందకరం అని,ఆయన చేరికతో పార్టీ మరింత బలపడుతుంది అని వారు పేర్కొన్నారు. చేరిక కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల ప్రశాంత్, ముంజల కుమారస్వామి, కనకం, రవి, తిప్పారపు కిషన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పు మొగిలి ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ నాయకులు మంద రవికి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన పాల్గొనడం పార్టీకి మరింత శక్తినిచ్చే అంశమని అభిప్రాయపడ్డారు.

## పంచాయతీ ఎన్నికల్లో

# బాండ్ పేపర్ హామీతో సవాల్

**● మల్లంపల్లి ఇండిపెండెంట్ అభ్యర్థి గోల్కొండ రాజు**

**● అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రజలను కోరిన అభ్యర్థి**



**మల్లంపల్లి మండల ప్రతినిధి డిసెంబర్ 9:**
గ్రామపంచాయతీ పరిధిలో అవినీతి రహిత పాలన అందిస్తా ఎన్నికల సమయంలో ప్రతి ఓటర్ ఇంటి గుమ్మ వద్దకు ఎలా వెళ్తున్నానో అదే రీతిలో ఎన్నికల్లో గెలిచాక గ్రామ సర్పంచ్ గా కనీసం ప్రతి 10, 15 రోజులకోసారి ప్రతి పల్లెను ప్రతి కాలనీ ప్రతి ఇంటి సమస్యను తెలుసుకునేందుకు ప్రతి ఇంటి గుమ్మం వద్దకు వస్తాను. సర్పంచ్ గా నా సమయాన్ని ప్రతిరోజు గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్నిత సమయాన్ని కేటాయిస్తా... ప్రజల సమస్యలపై తక్షణ పరిష్కార చర్యలు తీసుకుంటా...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధుల సహాయంతో ప్రతి పైసా ను గ్రామ అభివృద్ధికి ప్రజల కోసం ఖర్చు పెడతాను గ్రామపంచాయతీ ఆదాయ వనరును పెంచేలా నూతన నిర్మాణాలను చేపడతాను డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ నిధులు వాటి వినియోగాలను ప్రజలందరికీ తెలియపరిచేలా ప్రతి కాలనీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన కమిటీ ఆధ్వర్యంలో పరిష్కారం చేయించడానికి కృషి చేస్తా... పేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చే ఇండ్లను సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటాను అర్హులైన వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటాను గ్రామ పంచాయతీ పరిధిలోని విద్య వైద్య పారిశుధ్య పనులు నిత్యం పర్యవేక్షించడం మౌలిక వసతులు కల్పించడం.మండలం ఏర్పడినప్పటికి జాప్యం జరుగుతున్న మిగతా మండల ఆఫీసుల ఏర్పాటుకు కృషి చేస్తా... మల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరపల్లి మంచినీళ్ల పల్లి, ఉమ్మాయ్ నగర్ పల్లెలపై ప్రత్యేక శ్రద్ధతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మల్లంపల్లిలో పి హెచ్ సి సెంటర్ ను ఏర్పాటు చేసి 24 గంటల వైద్య సౌకర్యం ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేస్తా.మల్లంపల్లి మండల పరిధిలో అంబులెన్స్ సౌకర్యం కల్పించేలా కృషి చేస్తా... బస్టాండ్ సౌకర్యం, పబ్లిక్ టాయిలెట్స్ సౌకర్యాన్ని మెరుగుపరుస్తా...మల్లంపల్లి కి కెనాల్ పాయింట్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..విద్యార్థుల ఆలోచనలు చెడు అలవాట్లకు పోకుండా సమాజంలో పోటీతత్వాన్ని తట్టుకునే విధంగా స్వయంగా కౌన్సిలింగ్ తరగతులు ఏర్పాటు చేస్తా... విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన, పర్యవేక్షణ, వారిలో సృజనాత్మకత పెంచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం... పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులకు లైబ్రరీ సౌకర్యాన్ని గ్రామపంచాయతీ ఆవరణలోనే కల్పించడం. మైనింగ్ రాయల్టీ మల్లంపల్లి గ్రామపంచాయతీకి రావాల్సిన వాటాను ప్రభుత్వం నుండి వచ్చే విధంగా కృషి చేయడం. ప్రజల అందరికీ అందుబాటులో ఉంటా.... రైతులు యువకులు మేధావుల సహకారంతో సమిష్టి నిర్ణయాలతో ఊరికి కావలసిన ఏ కార్యక్రమమైనా ఏ నిర్మాణమైన ఏ సౌకర్యమైన కల్పించేందుకు 100% కృషి చేస్తా...

మహమ్మద్ గౌస్‌పల్లిలో కాంగ్రెస్ ప్రచారం జోరందుకుంది.

# సర్పంచ్ అభ్యర్థి శైలజ సురేష్‌తో వార్డు అభ్యర్థుల ఇంటింటి సందర్శన





**ములుగు, డిసెంబర్ 9 :** మహమ్మద్ గౌస్‌పల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థి శైలజ సురేష్ 4వ మరియు 6వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఇంటింటికీ సందర్శిస్తూ తమ అభ్యర్థుల గెలుపు కోసం ఆశీర్వాదాలు కోరారు. 4వ వార్డులో వార్డు సభ్య అభ్యర్థి ఎనుముల రమేష్, 6వ వార్డులో అభ్యర్థి గుర్రాల సుమలత రజనీకర్ రెడ్డి, 10వ వార్డులో అభ్యర్థి గాజుల సునీత సాంబయ్యలు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలకు తమ అభివృద్ధి లక్ష్యాలను వివరించిన అభ్యర్థులు, గ్రామంలో మౌలిక వసతుల పురోగతికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభ్యున్నతే తమ లక్ష్యం అని సర్పంచ్ అభ్యర్థి శైలజ సురేష్ తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది.



# కటక్ టీ20లో తెలుగబ్బాయ్ చారిత్రాత్మక రికార్డ్



దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో 4 పరుగులు చేసిన వెంటనే టీం ఇండియా యువ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ ఒక భారీ రికార్డును బద్దలు కొట్టాడు. ఒక విషయంలో అతను మిగతా భారత బ్యాట్స్‌మెన్‌లందరినీ అధిగమించాడు. టీం ఇండియా యువ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ ఒక భారీ రికార్డును సృష్టించాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్ అతనికి ప్రత్యేకమైనది. గతంలో ఏ ఇతర భారతీయ ఆటగాడు సాధించని ఘనతను అతను సాధించాడు.టీం ఇండియా యువ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ ఒక భారీ రికార్డును సృష్టించాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్ అతనికి ప్రత్యేకమైనది. గతంలో ఏ ఇతర భారతీయ ఆటగాడు సాధించని ఘనతను అతను సాధించాడు.కటక్‌లోని బారాబతి స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ నాలుగు పరుగులు చేయడం ద్వారా టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. దీనితో, 25 ఏళ్ల వయసులోపు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1,000 పరుగులు చేసిన తొలి భారతీయ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.కటక్‌లోని బారాబతి స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ నాలుగు పరుగులు చేయడం ద్వారా టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. దీనితో, 25 ఏళ్ల వయసులోపు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1,000 పరుగులు చేసిన తొలి భారతీయ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.తిలక్ వర్మ కేవలం 23 సంవత్సరాల 31 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు, ఈ ఘనత సాధించడానికి 34 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. తిలక్ కంటే ముందు, 25 సంవత్సరాల 65 రోజుల వయసులో 1,000 %ట20×% పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడైన భారతీయుడు అభిషేక్ శర్మ. తిలక్ వర్మలలో 1,000 పరుగులు చేసిన 13వ భారతీయ క్రికెటర్ కూడా అయ్యాడు.తిలక్ వర్మ కేవలం 23 సంవత్సరాల 31 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు, ఈ ఘనత సాధించడానికి 34 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. తిలక్ కంటే ముందు, 25 సంవత్సరాల 65 రోజుల వయసులో 1,000 పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడైన భారతీయుడు అభిషేక్ శర్మ. తిలక్ వర్మ %ట20×%లలో 1,000 పరుగులు చేసిన 13వ భారతీయ క్రికెటర్ కూడా అయ్యాడు.తిలక్ వర్మ కూడా అత్యంత వేగంగా 1,000 పరుగులు సాధించిన ఐదవ భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ 27 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని చేరుకుని ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ 28 ఇన్నింగ్స్‌లతో జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు.తిలక్ వర్మ కూడా అత్యంత వేగంగా 1,000 పరుగులు సాధించిన ఐదవ భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ 27 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని చేరుకుని ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ 28 ఇన్నింగ్స్‌లతో జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు.ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ నెమ్మదిగా ఇన్నింగ్స్ ఆడాడు. అతను 32 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్స్‌తో కేవలం 26 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అతను ఈ సిక్స్‌ను నేరుగా గ్రౌండ్ వెలుపల కొట్టాడు.ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ నెమ్మదిగా ఇన్నింగ్స్ ఆడాడు. అతను 32 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్స్‌తో కేవలం 26 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అతను ఈ సిక్స్‌ను నేరుగా గ్రౌండ్ వెలుపల కొట్టాడు.

## హాఫ్ సెంచరీతో హార్దిక్ శివతాండవం




కటక్ లోని బారాబతి స్టేడియంలో జరిగిన తొలి టీ20లో దక్షిణాఫ్రికాకు 176 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. దక్షిణాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. భారత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 175 పరుగులు చేసింది.భారత జట్టు తరపున హార్దిక్ పాండ్యా 59 పరుగులు (28 బంతులు) చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతను 25 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అంతేకాకుండా, పాండ్యా టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 100 సిక్సర్లను కూడా పూర్తి చేసుకున్నాడు.పాండ్యా కాకుండా తిలక్ వర్మ 26, అక్షర్ పటేల్ 23 పరుగులు చేశారు. అభిషేక్ శర్మ 17, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 12 పరుగులు చేశారు.దక్షిణాఫ్రికా తరపున లుంగి న్గిడి మూడు వికెట్లు పడగొట్టాడు. లూథో సిపామ్లా రెండు వికెట్లు పడగొట్టాడు. డోనోవన్ ఫెర్రీరా ఒక వికెట్ పడగొట్టాడుభారత్ (ప్లేయింగ్ %శ×%): అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ(కీపర్), అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చకరవర్తి, అర్ష్‌దీప్ సింగ్. తొలి టీ20లో దక్షిణాఫ్రికాపైనే చెలరేగాడు. క్రీజులోకి వచ్చీరాగానే ఈ ఆల్‌రౌండర్ ఫోర్లు, సిక్సర్లు బాదేయగా టీమిండియా భారీస్కోర్ చేసింది. పవర్ ప్లేలో లుంగి ఎంగిడి(3-31) విజృంభణతో కష్టాల్లో పడిన జట్టును ఓపెనర్ అభిషేక్ శర్మ(17), తిలక్ వర్మ(26)లు ఆదుకున్నారు. వీరిద్దరి తర్వాత అక్షర్ పటేల్(23) జతగా పాండ్యా చితక్కొట్టాడు. చివరి ఓవర్లో 12 రన్స్ పిండుకోవడంతో ప్రత్యర్థికి 176 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది టీమిం డియా.వన్డే సిరీస్‌లో అదిరే ఆటతో సఫారీలకు చెక్ పెట్టిన భారత జట్టు టీ20 తొలి పోరులో భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. టాపార్డర్ విఫలమైనా.

## టీమ్‌లోకి రావాలంటే రూ.1.2 లక్షల డీల్ బీసీసీఐ కళ్ల ముందే భారీ స్కామ్




ప్రపంచ క్రికెట్‌ను ఐసీసీ నడిపినట్టే, భారత క్రికెట్‌ను బీసీసీఐ నడుపుతుంది. కొత్త టాలెంటును వెలికితీయడంలో ఆటగాళ్లను అంతర్జాతీయ క్రికెట్‌కు సిద్ధం చేయడంలో బీసీసీఐ ఎంతో కృషి చేస్తోంది. అయితే పుదుచ్చేరిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ బీసీసీఐ కళ్ల ముందు జరుగుతున్న ఫేక్ అండ్ ఫ్రాడ్ వ్యవహారం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.పుదుచ్చేరిలో క్రికెట్ టీమ్‌లలోకి రావడానికి ఆటగాళ్లు షార్ట్‌కట్ ఎంచుకుంటున్నారు. కొంతమంది వ్యక్తులు బీసీసీఐ, క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ పుదుచ్చేరికి పనిచేస్తూ, డబ్బు కోసం ఈ దందా నడుపుతున్నారు. డబ్బు తీసుకుని ఫేక్ అడ్రస్?లు క్రియేట్ చేయడం, అర్హత ధృవీకరణ పత్రాలను అందిస్తున్నారు. బీసీసీఐ అండర్లోనే జరుగుతున్న ఈ అక్రమాన్ని ప్రముఖ మీడియా దర్యాప్తులో బయటపడింది.గత 3 నెలల్లో కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని 2,000కు పైగా ఆటగాళ్ల రిజిస్ట్రేషన్ ఫారాలను పరిశీలించింది. డజనుకు పైగా మాజీ, ప్రస్తుత ఆటగాళ్లు, అధికారులతో మాట్లాడింది. అంతేకాకుండా నివాస, విద్యా సంస్థలకు సంబంధించిన అనేక చిరునామాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత ఈ నిజాలు వెలుగులోకి వచ్చాయి.ఈ దర్యాప్తు ద్వారా ఒక వ్యవస్థీకృత చట్టవిరుద్ధ వ్యవస్థ నడుస్తున్నట్లు తేలింది. దీనిని అక్కడి ప్రైవేట్ క్రికెట్ అకాడమీ కోచ్‌లు నిర్వహిస్తున్నారు. వీరు వేరే రాష్ట్రాలకు చెందిన క్రికెటర్ల కోసం నకిలీ డాక్యుమెంట్లు క్రియట్ చేస్తున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం పుదుచ్చేరిలో ఉండాల్సిన ఒక సంవత్సరం నివాస అవసరాన్ని ఇలా నకిలీ పత్రాలతో పూర్తి చేయించి, ఆ ఆటగాళ్లను స్థానిక ఆటగాళ్లుగా మారుస్తున్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్యాకేజ్ రూపంలో రూ.1.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తానికి జరుగుతోంది. ఈ అక్రమ మార్గమే క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ పుదుచ్చేరి వివిధ వయో వర్గాల జట్లలో స్థానం సంపాదించడానికి దారి అవుతోంది.ఈ అక్రమాలకు అతిపెద్ద సాక్ష్యం ఏమిటంటే.. వివిధ జట్లలో ఆడుతున్న 17 మంది స్థానిక క్రికెటర్లు మోతీనగర్‌లోని ఒకే ఆధార్ చిరునామాను ఉపయోగిస్తున్నారు. అయితే, ఆ ఇంటి యజమానిని సంప్రదించినప్పుడు, అద్దె చెల్లించనందున ఆ అద్దెదారులను నెలల క్రితమే ఖాళీ చేయించామని తెలిసింది. ఈ సిస్టమ్ వల్ల పుదుచ్చేరిలో పుట్టిన స్థానిక ఆటగాళ్లు అవకాశాలు కోల్పోయి, తీవ్రంగా నష్టపోతున్నారు. గత 4 సంవత్సరాలలో పుదుచ్చేరి 29 రంజీ మ్యాచ్‌లు ఆడింది, కానీ అందులో పుదుచ్చేరిలో పుట్టిన ఆటగాళ్లు కేవలం నలుగురు మాత్రమే ఉన్నారు. ఈ సీజన్‌లో జరిగిన వీనూ మన్కడ్ ట్రోఫీ ఓపెనింగ్ మ్యాచ్‌లో కూడా జట్టులోని 11 మందిలో 9 మంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారే కావడం గమనార్హం.

# ఇండిగో సంక్షోభం 7 రోజుల్లో రూ.38,000 కోట్ల నష్టం




మంగళవారం కూడా స్టాక్ మార్కెట్ గణనీయమైన క్షీణతను చవిచూసింది. సెన్సెక్స్, నిఫ్టీ కుప్పకూలాయి. ఇంతలో తీవ్ర సంక్షోభంతో సతమతమవుతున్న ఇండిగో ఎయిర్‌లైన్స్ క్షీణత మందగించినట్లు కనిపించింది. కానీ అది రెడ్ జోన్‌లోనే ఉంది. గత ఏడు రోజులుగా కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం కారణంగా కంపెనీ గణనీయమైన నష్టాలను చవిచూసింది. దాని మార్కెట్ క్యాప్ %వి%4.3 బిలియన్లు (రూ. 38,000 కోట్లకు పైగా) తగ్గింది. గణనీయమైన నష్టాలను కలిగించిన ఈ స్టాక్‌లో పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులు ఇప్పుడు విక్రయించాలా, ఉంచాలా లేదా మరిన్ని కొనాలా అనే సందిగ్ధతను ఎదుర్కొంటున్నారు.ఇండిగో 7 రోజుల్లో భారీ నష్టాన్ని చవిచూసింది:స్టాక్ మార్కెట్ పతనం మధ్య ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ స్టాక్ కూడా మంగళవారం దాదాపు 1% క్షీణతతో నష్టాల్లో ట్రేడవుతోంది. ఈ ఎయిర్‌లైన్ స్టాక్ మునుపటి ట్రేడింగ్ రోజున 9% పడిపోయింది. ఇండిగో విమాన సంక్షోభం నుండి ఏడు రోజులు గడిచాయి. కార్యకలాపాలు ఇంకా సాధారణ స్థితికి రాలేదు. ఈ సంక్షోభం మధ్య ప్రయాణికులు భారీ సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, ఇండిగో షేర్‌లో పెట్టుబడి పెట్టిన వారు కూడా భారీ నష్టాలను చవిచూశారు.రాయిటర్స్ నివేదిక ప్రకారం.. సంక్షోభం కారణంగా గత ఏడు రోజుల్లో ఇండిగో స్టాక్ 17% కంటే ఎక్కువ పడిపోయింది. దాని మార్కెట్ క్యాప్ రూ.1.89 లక్షల కోట్లకు పడిపోయింది. తత్ఫలితంగా కేవలం ఏడు రోజుల్లోనే అది %వి%4.3 బిలియన్లను కోల్పోయింది. భారతీయ రూపాయలలో లెక్కించినట్లయితే స్టాక్ క్షీణత పెట్టుబడిదారుల రూ.38,708 కోట్ల వరకు కోల్పోవాల్సి వచ్చింది.

# తగ్గిన బంగారం ధరలు



రూపాయి బలహీనత ఎఫెక్ట్‌తో బంగారం, వెండి ధరలు భగభగ మండిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల తగ్గినట్లే తగ్గిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంటుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. గోల్డ్ ధర తగ్గగా.. సిల్వర్ ధర పెరిగింది.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. మంగళవారం (డిసెంబర్ 9 2025) ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.330 మేర తగ్గి.. రూ.1,30,090 గా ఉంది.22 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.300 మేర తగ్గి.. 1,19,250 గా ఉంది.వెండి కిలో ధర రూ.1000 మేర పెరిగి.. 1,90,000 లుగా ఉంది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,090 ఉంది.. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,19,250 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 ఉంది. కిలో వెండి ధర రూ.1,99,000 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,240, 22 క్యారెట్ల ధర రూ.1,19,400 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,910.. 22 క్యారెట్ల ధర రూ.1,20,000 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 లుగా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,30,090, 22 క్యారెట్లు రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు

## లక్షలు సంపాదించాలనుకునే వారి కోసమే ఈ బిజినెస్



వ్యాపారం చేయాలనే స్ట్రాంగ్ విల్ ఉండాలే కానీ.. ఎంతటి రిస్క్ ఉన్న బిజినెస్‌లోనైనా సక్సెస్ అవ్వొచ్చు. అయితే కాన్ఫిడెన్స్‌తో పాటు ఆ బిజినెస్‌లోకి దిగే ముందే దాని గురించి మంచి అవగాహన కలిగి ఉండాలి. ఇప్పుడు అలాంటి రిస్క్‌తో కూడిన బిజినెస్ ఐడియా గురించి తెలుసుకుందాం..సాధారణంగా నగరాల్లోనే పెద్ద పెద్ద కాలేజీలు ఉంటాయి. అందులో చదువుకునేందుకు విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. వారిలో చాలా మంది ఆ కాలేజీకి దగ్గరల్లోని హాస్టల్స్‌లో ఉంటారు. కొన్ని ప్రాంతాల్లో సరైన వసతులు లేకుండా ఉండే హాస్టల్స్ చాలా ఉన్నాయి. హాస్టల్ ప్రారంభించినప్పుడు ఉండే సౌకర్యాలు, భోజన వసతులు తర్వాత తర్వాత ఉండవు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలకు దగ్గర్లో హాస్టల్ నిర్వహిస్తే మంచి ఆదాయం పొందవచ్చు.అయితే నేటి యువతరానికి తగ్గట్లు హాస్టల్‌లో సౌకర్యాలు కల్పించడంతో పాటు భోజనం కూడా శుభ్రంగా, రుచిగా అందించగలిగితే మార్కెటింగ్ అవసరం లేకుండానే ఈ బిజినెస్‌లో సూపర్ సక్సెస్ అవ్వొచ్చు. అయితే హాస్టల్ బిజినెస్ చేయడానికి పెట్టుబడి కూడా గట్టగానే అవసరం అవుతుంది. హాస్టల్ బిల్డింగ్ రెంట్, ప్రతి రూమ్‌లో ఫ్యాన్లు, లైట్లు, బెడ్లు, కిచన్ సెటప్, వంట వాళ్లు ఇలా ఓ రూ.20 లక్షల పెట్టుబడి అవసరం అవుతుంది. అలాగే కాలేజీలకు సెలవులు ఉన్నప్పుడు కూడా ఆదాయం ఉండదు. వీటిని భరించగలిగి, ఓ 100 మంది ఉన్న కుటుంబాన్ని నడిపించేంత ఓపిక ఉంటే మాత్రం హాస్టల్ బిజినెస్‌లో సక్సెస్ అవ్వొచ్చు.

## జీరో బ్యాలెన్స్ అకౌంట్ ఉన్నవారికి ఇవన్నీ ఫ్రీ అని తెలుసా.




జీరో బ్యాలెన్స్ ఉన్న బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలకు ఉచిత సౌకర్యాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( పొడిగించింది. ఈ ఖాతాలను తక్కువ ఖర్చు లేదా మేకప్ ఎంపికలుగా పరిగణించవద్దని, సాధారణ పొదుపు ఖాతాల మాదిరిగానే వారికి సేవలను అందించాలని రిజర్వ్ బ్యాంక్ బ్యాంకులను ఆదేశించింది. ఎవరైనా లిఖితపూర్వకంగా లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే బ్యాంకు 7 రోజుల్లోపు పొదుపు ఖాతాను %దీూదీణ%గా మార్చాలి. ఈ సూచనలు వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తాయి.కస్టమర్ కోరితే బ్యాంకులు తమ ప్రస్తుత పొదుపు ఖాతాలను ఖాతాలుగా మార్చుకోవాలని కోరారు . కొత్త నిబంధనల ప్రకారం.. ప్రతి %దీూదీణ% ఖాతాలో నగదు డిపాజిట్ చేసే, ఆన్‌లైన్‌లో డబ్బును అభ్యర్థించే లేదా చెక్కు ద్వారా అభ్యర్థించే సౌకర్యం ఉండాలి. అలాగే ఒక నెలలో ఎన్నిసార్లు డబ్బును డిపాజిట్ చేయవచ్చనే దానిపై ఎటువంటి పరిమితి ఉండదు.ఈ సౌకర్యాలు ఫ్రీ.కస్టమర్లు ఎలాంటి వార్షిక రుసుము లేకుండా %ుూవీ% డెబిట్ కార్డును పొందుతారు.కనీసం 25 పేజీల చెక్‌బుక్, ఉచిత ఇంటర్నెట్ మొబైల్ బ్యాంకింగ్, ఉచిత పాస్‌బుక్ లేదా నెలవారీ స్టేట్‌మెంట్ కూడా ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి.
నెలకు కనీసం నాలుగు సార్లు విత్‌డ్రాలు ఉచితం.

బుధవారం,
డిసెంబర్ 10, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక





టాలీవుడ్ ప్రముఖ నటుడు రాజశేఖర్ కు ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. సినిమా షూటింగ్ లో ఆయన గాయపడ్డారని సమాచారం. కాలికి తీవ్ర గాయం కావడంతో వెంటనే ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్లారని, అక్కడ వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారని తెలుస్తోంది. ప్రస్తుతం నటుడి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. ప్రస్తుతం తమిళంలో విజయవంతమైన 'లబ్బర్ పందు' రీమేక్‌లో నటిస్తున్నారు రాజశేఖర్. ఈ చిత్రంలో విశ్వదేవ్ రాచకొండ హీరోగా నటిస్తుండగా, రాజశేఖర్ కుమార్తె శివాని హీరోయిన్‌గా కనిపించనుంది. అలాగే సీనియర్ హీరో, హీరోయిన్లు రాజశేఖర్, రమ్యకృష్ణ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు . ఇప్పుడీ సినిమా షూటింగులో నే రాజశేఖర్ గాయపడ్డారని తెలుస్తోంది. ఆయన కాలి చీలమండకు గాయమైందని టాక్. పరీక్షించిన వైద్యులు చీలమండలో క్రాక్స్ ఉన్నట్లు గుర్తించి వెంటనే ఆపరేషన్ చేశారు. అనంతరం నాలుగు వారాల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. రాజశేఖర్‌కు గాయం కావడంతో సినిమా షూటింగ్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. చిత్రీకరణను తిరిగి వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.లబ్బర్ పందు రీమేక్ విషయానికి వస్తే.. సుమారు 27 ఏళ్ల తర్వాత రమ్యకృష్ణ ఈ సినిమాలో రాజశేఖర్‌కు జోడీగా నటిస్తుండటం విశేషం. ఈ సినిమాతో పాటు రాజశేర్ మరో పాన్ ఇండియా మూవీ చేస్తున్నారు. నవంబర్ 25న కొత్త సినిమా చిత్రీకరణలో ఆయనకు గాయాలు అయ్యాయి. మేడ్చల్ సమీపంలో యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ చేస్తుండగా కాలికి గాయాలు అయ్యాయి. యూనిట్ సన్నిహిత వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం%ొ% రాజశేఖర్ కుడి కాలికి బలమైన గాయాలు అయ్యాయి. మడమ దగ్గర పెద్ద ఇంజ్యూరీ అయినట్టు తెలిసింది. గాయమైన వెంటనే హుటాహుటిన యూనిట్ సభ్యులు ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు వెంటనే సర్జరీ చేశారు. సుమారు మూడు గంటల పాటు సర్జరీ జరిగింది. బలమైన గాయం కావడంతో బోన్ బయటకు వచ్చిందని, అందువల్ల సర్జరీకి మూడు గంటలు పట్టిందని సమాచారం. సర్జరీలో భాగంగా రాజశేఖర్ కాలిలో ప్లేట్స్ %a% వైర్ అమర్చారు. దీని వల్ల త్వరగా రికవరీ అవుతారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. నొప్పి భరిస్తూ రాజశేఖర్ సర్జరీ చేయించుకున్నారని, ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని యూనిట్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన రికవరీ అవుతున్నారు.సర్జరీ తర్వాత మూడు నుంచి నాలుగు వారాల పాటు తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలని రాజశేఖర్ కు వైద్యులు తెలిపారు. ముఖ్యంగా గాయమైన కాలిని ఎట్టిపరిస్థితుల్లోనూ కదపకూడదని చెప్పారు. అందువల్ల కొన్ని రోజుల పాటు ఆయన చిత్రీకరణలకు దూరంగా ఉంటారు. జనవరి 2026 లో మళ్ళీ షూటింగ్ ప్రారంభించవచ్చు.రాజశేఖర్ కు ఈ విధంగా గాయాలు కావడం మొదటిసారి కాదు. నవంబర్ 15, 1989లో 'మగాడు' షూటింగ్ చేస్తున్న సమయంలోనూ ఆయనకు గాయమైంది. అప్పుడు ఎడమ కాలికి గాయమైతే, ఇప్పుడు కుడి కాలికి గాయమైంది. ఇప్పుడు 35 ఏళ్ళ తర్వాత నవంబర్ నెలలో మళ్ళీ ఆయనకు గాయమైంది. గాయాలను సైతం లెక్క చేయకుండా యాక్షన్ సీన్లు చేస్తున్నారు. రాజశేఖర్ అప్ కమింగ్ ప్రాజెక్ట్ 'బైకర్'. అది కాకుండా మరో రెండు సినిమాలు చేస్తున్నారు. ఆ సినిమాల టైటిల్స్ ఖరారు చేయలేదు. రికవరీ తర్వాత ఆ రెండు సినిమాల చిత్రీకరణలు మొదలు అవుతాయి.

# అదిరిపోయే లుక్‌లో అందాల భామ

అందాల ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ ఈ మధ్య కాలంలో ఎక్కువగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది.అందాల ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైన ఫిదా అవ్వాల్సిందే. ఈ చిన్నది కాంతార చాప్టర్ 1 మూవీతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ రేంజ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది.అందాల ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైన ఫిదా అవ్వాల్సిందే. ఈ చిన్నది కాంతార చాప్టర్ 1 మూవీతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ రేంజ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది.రుక్మిణి వసంత్ సప్త సాగరాలు దాటి అనే సినిమాతో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది. తర్వాత కాంతార చాప్టర్ 1 మూవీలో యువరాణిలా తన అంద చందాలతో అందరినీ కట్టి పడేసి తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. రుక్మిణి వసంత్ సప్త సాగరాలు దాటి అనే సినిమాతో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది.



తర్వాత కాంతార చాప్టర్ 1 మూవీలో యువరాణిలా తన అంద చందాలతో అందరినీ కట్టి పడేసి తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.ఈ కన్నడ బ్యూటీ బెంగళూరుకు చెంది ఆర్మీ కుటుంబం నుంచి వచ్చింది. ఈ అమ్మడు నాన్న కల్నల్ వసంత్ వేణుగోపాల్, తల్లి సుభాషిణి, వీరికి ఒక చెల్లి కూడా ఉంది. రుక్మిణి వసంత్ సినిమాలపై ఉన్న ఇట్రస్ట్‌తో మోడలింగ్ లోకి అడుగు పెట్టి, చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది.ఈ కన్నడ బ్యూటీ బెంగళూరుకు చెంది ఆర్మీ కుటుంబం నుంచి వచ్చింది. ఈ అమ్మడు నాన్న కల్నల్ వసంత్ వేణుగోపాల్, తల్లి సుభాషిణి, వీరికి ఒక చెల్లి కూడా ఉంది. రుక్మిణి వసంత్ సినిమాలపై ఉన్న ఇట్రస్ట్‌తో మోడలింగ్ లోకి అడుగు పెట్టి, చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది.కన్నడ మూవీ బీర్బల్ ట్రైయాలజీ సినిమాతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి, మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత హిందీలో అప్ స్టార్ట్స్ అనే మూవీతో అరగేట్రం చేసింది. కానీ ఈ రెండు సినిమాలో రాని గుర్తింపు సప్తసాగరాలు దాటి మూవీతో సంపాదించుకుంది.కన్నడ మూవీ బీర్బల్ ట్రైయాలజీ సినిమాతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి, మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత హిందీలో అప్ స్టార్ట్స్ అనే మూవీతో అరగేట్రం చేసింది. కానీ ఈ రెండు సినిమాలో రాని గుర్తింపు సప్తసాగరాలు దాటి మూవీతో సంపాదించుకుంది.ఇక ఈ మూవీ తర్వాత కాంతార చాప్టర్ 1లో నటించి పాన్ ఇండియా లెవల్‌లో గుర్తింపు సంపాదించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు ఎన్టీఆర్ నీల్ చిత్రంలో హీరోయిన్‌గా చేస్తుంది. అంతే కాకుండా పలు సినిమాల్లో ఛాన్స్ కొట్టేసినట్లు సమాచారం. ఇక ఈ మూవీ తర్వాత కాంతార చాప్టర్ 1లో నటించి పాన్ ఇండియా లెవల్‌లో గుర్తింపు సంపాదించుకుంది. ఈ అమ్మడు ఎన్టీఆర్ నీల్ చిత్రంలో హీరోయిన్‌గా చేస్తుంది. అంతే కాకుండా పలు సినిమాల్లో ఛాన్స్ కొట్టేసినట్లు సమాచారం.

# నడుము అందాలతో ఆగం చేయకే పిల్లా.



అందాల చిన్నది రాశి సింగ్ తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది. నడుము అందాలను చూపిస్తూ, ఆరెంజ్ కలర్ డ్రెస్‌తో ప్రతి ఒక్కరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ హల్ చల్ చేస్తున్నాయి.యంగ్ బ్యూటీ రాశి సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది శశి అనే మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ తెలుగు అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. అంతే కాకుండా ఈ బ్యూటీ నటనకు కూడా మంచి మార్కులే పడ్డాయి.యంగ్ బ్యూటీ రాశి సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది శశి అనే మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ తెలుగు అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. అంతే కాకుండా ఈ బ్యూటీ నటనకు కూడా మంచి మార్కులే పడ్డాయి.మొదటి మూవీతోనే తన అంద, అభినయంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసిన ఈ చిన్నది తర్వాత వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అవుతుంది అనుకున్నారు. కానీ ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు.మొదటి మూవీతోనే తన అంద, అభినయంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసిన ఈ చిన్నది తర్వాత వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అవుతుంది అనుకున్నారు. కానీ ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు.ఈ మధ్య ఈ బ్యూటీ హీరో రాజ్ తరుణ్ సరసన పాంచ్ మీనార్ మూవీలో నటించిన విషయం తెలిసిందే. సినిమాలే కాకుండా ఈ బ్యూటీ వెబ్ సిరీస్ చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది. 3 రోజెస్ అనే వెబ్ సీరీస్ సీజన్‌లో ఈ బ్యూటీ కీలక పాత్రలో కనిపించి మెప్పించనుంది.ఈ మధ్య ఈ బ్యూటీ హీరో రాజ్ తరుణ్ సరసన పాంచ్ మీనార్ మూవీలో నటించిన విషయం తెలిసిందే. సినిమాలే కాకుండా ఈ బ్యూటీ వెబ్ సిరీస్ చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది. 3 రోజెస్ అనే వెబ్ సీరీస్ సీజన్‌లో ఈ బ్యూటీ కీలక పాత్రలో కనిపించి మెప్పించనుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు తన అంద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. చీరలో తన అందాల హొయలు చూపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు తన అంద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. చీరలో తన అందాల హొయలు చూపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది.ఈ క్రమంలోనే ఈ అమ్మడు, తాజాగా ఆరెంజ్ కలర్ డ్రెస్‌తో తన క్యూట్ నెస్‌తో ఆకట్టుకుంటుంది. ఇందులో ఈ ముద్దుగుమ్మ అందాలకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. దీంతో నీ నడుము అందాలతో ఆగం చేయకంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.ఈ క్రమంలోనే ఈ అమ్మడు, తాజాగా ఆరెంజ్ కలర్ డ్రెస్‌తో తన క్యూట్ నెస్‌తో ఆకట్టుకుంటుంది. ఇందులో ఈ ముద్దుగుమ్మ అందాలకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. దీంతో నీ నడుము అందాలతో ఆగం చేయకంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.

# ఓం శాంతి శాంతి శాంతిః



తరుణ్‌భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఏఆర్ సజీవ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. సోమవారం టీజర్‌ను లాంచ్ చేశారు. గ్రామీణ నేపథ్యంలో సహజమైన హాస్యం, డ్రామా కలబోతగా టీజర్ ఆకట్టుకుంది. ఇందులో చేపల వ్యాపారి అంబటి ఓంకార్ నాయుడు పాత్రలో తరుణ్‌భాస్కర్ కనిపించారు.గోదావరి జిల్లాల నేపథ్యంలో నడిచే హాస్యభరిత చిత్రమిదని, చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మెప్పిస్తుందని దర్శకుడు తెలిపారు. తాను ఎంతో ఇష్టపడి చేసిన సినిమా ఇదని తరుణ్‌భాస్కర్ పేర్కొన్నారు. ఈ సినిమాతో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఖాయమని దర్శకుడు సజీవ్ తెలిపారు. బ్రహ్మానందం, బ్రహ్మాజీ, సురభి ప్రభావతి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జై క్రిష్, నిర్మాతలు: సృజన్ యరబోలు, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు.

# ఇరగదీసిన ఇమ్మాన్యుయేల్



బిగ్ బాస్ సీజన్ 9 చివరి దశకు వచ్చేసింది. ఫైనల్ కు దగ్గరపడుతున్న క్రమంలో టైటిల్ రేస్ ముఖ్యంగా కల్యాణ్ తనుజ మధ్య జరుగుతోంది. ఇమ్మాన్యువెల్, సంజనా కూడా స్ట్రాంగ్ కాంటెండర్స్‌గా ఉన్నారు. ఈ వారం నామినేషన్స్ లో క్యాప్టెన్ కల్యాణ్ కు ఇచ్చిన పవర్‌తో ఎవరైనా ఒక నామినేటెడ్ కొంటెస్టెంట్‌ను సేఫ్ చేసి, మరొకరిని డేంజర్ జోన్‌లోకి తీసుకురావచ్చు. ఈ ట్విస్ట్ వల్ల హౌస్‌లో అలయన్సెస్ షేక్ అయ్యాయి. ఇక బిగ్ బాస్ హౌస్ మెంబర్స్ కు బాక్స్ ఆఫ్ ఇంపాక్ట్ అనే టాస్క్ ఇచ్చాడు. హౌస్‌లోకి ఆరు బాక్సులు పంపించాడు బిగ్‌బాస్. ఇందులో 0 %-% 2,50,000 వరకూ నంబర్లు ఉన్నాయి. ఆ బాక్స్ ల్లో ఉన్న పాయింట్స్ ను ఒకొక్కరికి కేటాయించాలి అని చెప్పాడు బిగ్ బాస్.కాగా ఇమ్మానుయేల్ 2,50,000, తనూజకి 2,00,000, డీమాన్‌కి 1,50,000, సుమన్ శెట్టికి 1,00,000, భరణికి 50,000 ఇచ్చారు హౌస్ మేట్స్ ఇక చివరిగా మిగిలిన 0ని సంజనకి ఇచ్చారు. దాంతో సంజన కాసేపు వాదన పెట్టుకుంది. సంజనకు ఇమ్మాన్యుయేల్, డీమన్ సపోర్ట్ చేశారు కానీ మిగిలిన వారు ఆమెకు 0ఇవ్వాలని నిర్ణయించారు. దాంతో నేను ఎంత ఆడినా కూడా నాకు ఇచ్చింది జీరో అంటూ కన్నీళ్లు పెట్టుకుంది సంజన. జీరో రావడంతో బిగ్ బాస్ సంజనను జైలుకు పంపాడు.ఆతర్వాత ఈ వారం హౌస్ లో ఉన్న అందరి భవిష్యత్తు ప్రేక్షకుల చేతుల్లో ఉంది.. అని బిగ్ బాస్ ఓ అనౌన్స్ మెంట్ ఇచ్చాడు. ఇప్పటి నుంచి మీరు యుద్దాలు చేయాల్సి ఉంటుంది. మీ ప్రదర్శనను బట్టే మీ స్కోర్ బోర్డు లెవల్ పెరుగుతుంది. తద్వారా ఫైనలిస్ట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది అని చెప్పాడు బిగ్ బాస్. ఈవారం టాప్ వన్ లో నిలిచిన వారు నామినేషన్స్ నుంచి సేవ్ అవుతారు అని అనౌన్స్ చేశాడు బిగ్ బాస్. అలాగే టాప్-2గా నిలిచే ఇద్దరు సభ్యులు ప్రేక్షకులను ఓట్ అపీల్ చేసుకొని వారి నిర్ణయంతో సేవ్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. లీడర్ బోర్డు లో చివరిగా ఉన్న హౌస్ మెట్ ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ ఉంది అని చెప్పాడు. దాంతో పాటు సంజన మొదటి ఛాలెంజ్ లో పాల్గొనే ఛాన్స్ లేదు అని చెప్పాడు బిగ్ బాస్. కాగా మొదటి యుద్ధం స్వింగ్ జరా అనే టాస్క్ ఇచ్చాడు బిగ్ బాస్. ఈ టాస్క్ కు కళ్యాణ్ సంచలక్ గా ఉన్నాడు. ఈ టాస్క్ లో ఇమ్మాన్యుయేల్ అదరగొట్టాడు. అతనే విన్ అయ్యి మొదటి స్థానంలో నిలిచాడు. కాగా భరణి, డీమాన్, తనూజ చివరిగా సుమన్ శెట్టి నిలిచారు.

# ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసిన బ్యూటీ



2024కు త్వరలోనే గుడ్ బై చెప్పనున్నాం. ఇక ఈ ఏడాది సినిమా ఇండస్ట్రీలో చాలా సంఘటనలు జరిగాయి. ఊహించని విధంగా కొంతమంది పెళ్లి చేసుకున్నారు. అలాగే ఇంకొంతమంది విడాకులు తీసుకున్నారు. ఇంకొంతమంది ప్రేమలో పడ్డారు. అదేవిధంగా మరికొంతమంది భామలు స్టార్ డమ్ కూడా తెచ్చుకున్నారు. ఇక కొంతమంది ఈ ఏడాది సినిమాలు చేయకుండా ఉండిపోయారు. మరికొంతమంది వరుస సినిమాలతో దూసుకుపోయారు. ఇక ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసిన టాలీవుడ్ హీరోయిన్ ఎవరో తెలుసా.? ఆమె చేసిన సినిమాలన్నీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కానీ ఒక్క సినిమా కూడా విజయం సాధించలేదు అదే విశేషం.. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో తెసా.?రామ్ చరణ్ పెద్ది సినిమాలో ఛాన్స్ వస్తే నో చెప్పా.. షాకింగ్ విషయం చెప్పిన నటుడుఆమె పేరు ప్రస్తుతం టాలీవుడ్ లో మారు మ్రోగుతుంది. ఏ స్టార్ హీరో సినిమా చూసిన ఆమె కనిపిస్తుంది. అలాగే యంగ్ హీరోల సినిమాలకు కూడా ఆమె మొదటి ఛాయిస్ అవుతుంది. ఆమె ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల. కన్నడ భాష నుంచి వచ్చిన ఈ తెలుగమ్మాయి.. తెలుగులో పెళ్ళిసందడి అనే సినిమాతో పరిచయం అయ్యింది. ఆతర్వాత రవితేజ ధమాకా సినిమాతో హిట్ అందుకుంది. ఇక తెలుగులో మహేష్ బాబులాంటి స్టార్ హీరోలతోనూ నటించింది. ఇటీవలే పుష్ప 2లో స్పెషల్ సాంగ్ లోనూ అదరగొట్టింది.ంది ఒకే ఒక్క సినిమా.. రూ.44,250 కోట్లకు మహారాణి.చేసింది ఒకే ఒక్క సినిమా.. అది కూడా స్టార్ హీరోతో.. కట్ చేస్తే రూ.44,250 కోట్లకు మహారాణి.ఇక ఈఏడాది తెలుగులో ఎక్కువ సినిమాలు చేసిన హీరోయిన్ గా నిలిచింది శ్రీలీల. రష్మిక మందన్న ఈ ఏడాది ఎక్కువ సినిమాలు చేసింది కానీ ఆమె తెలుగుతో పాటు హిందీలో కూడా నటించింది. కానీ తెలుగులో ఎక్కువ సినిమాలు చేసింది మాత్రం శ్రీలీలనే.. ఈ ఏడాది మొదట్లో రాబిన్‌హుడ్ అనే సినిమా చేసింది. నితిన్ హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆతర్వాత జూనియర్ అనే సినిమా చేసింది. ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇక చివరిగా మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ హీరోగా నటించిన మాస్ జాతర సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ప్రభావం

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com